
www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 133 | మంగళవారం 2, జనవరి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం




# పరీక్షా పే చర్చ రిజిస్ట్రేషన్లు ప్రారంభం..

## ఈ నెల 12 వరకు అవకాశం
## విద్యార్థులు నేరుగా రిజిస్టర్ చేసుకోవచ్చు




**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

విద్యార్థుల్లో పరీక్షల భయాన్ని పోగొట్టేందుకు పరీక్షా పే చర్చా కార్యక్రమాన్ని ప్రధాని నరేంద్ర మోదీ నిర్వహిస్తున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాలతో ప్రతీ ఏడాది జనవరి చివరి వారంలో దీనిని నిర్వహిస్తూ వస్తున్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాదికి సంబంధించిన రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. ప్రధానితో మాట్లాడేందుకు ఆసక్తిగా ఉన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అధికారిక వెబ్‌సైట్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని కేంద్ర విద్యాశాఖ వెల్లడించింది. ఈనెల 12 వరకు పరీక్షా పే చర్చ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కొనసాగుతుందని తెలిపింది. ఆరు నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఇందులో పాల్గొనవచ్చు. విద్యార్థులు నేరు గా రిజిస్టర్ చేసుకోవచ్చు. లేదా ఉపాధ్యాయుల లాగి న్ ద్వారా తమ పేరును నమోదు చేసుకోవచ్చు. అదేవి ధంగా తాము అడగదలుచుకున్న ప్రశ్నలను 500 అక్షరాలకు మించకుండా ముందే చెప్పాల్సి ఉంటుం ది. కాగా, ఈ కార్యక్రమాన్ని ఎప్పుడు నిర్వహిస్తామనే విషయాన్ని త్వరలోనే ప్రకటిస్తామని అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్టు చేసింది.

- ఆ రూట్లలో మెట్రో, ఫార్మాసిటీ రద్దు చేయడం లేదు
- రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్డు మధ్య ప్రత్యేకంగా క్లస్టర్లు
- జీరో కాలుష్యంతో ఈ క్లస్టర్లు
- యువతకు శిక్షణ కోసం ప్రత్యేక విశ్వవిద్యాలయాలు
- విదేశాలకు వెళ్లే యువతకు ఓరియంటేషన్ ఇప్పిస్తాం
- జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తా
- అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం

## శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు
# మెట్రో లైన్



ఎంజీబీఎస్ నుంచి పాతబస్తీ మీదుగా శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు మెట్రో లైన్ ఉంటుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం నాడు సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. మెట్రో, ఫార్మాసిటీ కానీ రద్దు చేయడం లేదని.. ప్రజాప్రయోజ నాలను దృష్టిలో ఉంచుకుని స్ట్రీమ్ లైన్ చేస్తున్నామని చెప్పారు. ఎయిర్‌పోర్టుకి గత ప్రభుత్వం ప్రతిపాదించిన రూట్లతో పోలిస్తే ఇప్పుడు దూరం తగ్గుంతుందని అన్నారు.

వివరాలు 2లో..

## జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండండి..

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ప్రజా క్షేమమే లక్ష్యంగా ఆమ్ ఆద్మీ పార్టీ రాజకీయాలు చేసిందని అన్నారు ఆ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్. తమ పనితీరుతో ఆప్‌కు ప్రజాధారణ లభించిందని చెప్పారు. పార్టీ కార్యకర్తలతో జరిగిన వర్చువల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రజా శ్రేయస్సు కోసం తాము ఎంచుకున్న మార్గంలో జైలుకు వెళ్లేందుకు కూడా సిద్ధంగా ఉండాలని పిల్లలకు ఉన్నతమైన చదువులు, పేదలకు ఉచితంగా వైద్యం గురించి మాట్లాడితే జైలుకు వెళ్లాల్సిందేనన్నారు.





2లో..

## రేవంత్‌కు కొత్త సంవత్సర శుభాకాంక్షలు వెల్లువ

2లో..

## షర్మిల ఏపీ రాజకీయాల్లో రాణిస్తారు

### కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు



వైఎస్సార్టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల ఏపీ రాజకీయాల్లో రాణిస్తారని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు వ్యాఖ్యానించారు. సోమవారం నాడు గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ... షర్మిల ఏపీలో బాగా పని చేస్తారని చెప్పారు. ఆంధ్రలో కాంగ్రెస్ కార్యకర్తలకు శుభవార్త.. పార్టీలోకి షర్మిల ఎంట్రీ అయ్యారన్నారు. తాను గతంలోనే చెప్పా ఎక్కడ పోగొట్టుకున్నారో అక్కడ ఫైట్ చేయాలన్నారు.

## పారిశుధ్య కార్మికులతో కలిసి కేటీఆర్ మధ్యాహ్న భోజనం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

నూతన సంవత్సర వేడుకలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పారిశుధ్య కార్మికులతో కలిసి జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో కేటీఆర్ పారిశుధ్య కార్మికులతో సమావేశం నిర్వహించారు. వారితో కాసేపు ముచ్చటించిన కేటీఆర్.. అనంతరం కలిసి భోజనం చేశారు. కార్మికులతో సెల్ఫీలు దిగారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పాల్గొన్నారు. ఇక కేటీఆర్‌ను పలువురు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నేతలు, కార్యకర్తలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.





## శంషాబాద్ విమానాశ్రయంలో రూ.2.9కోట్ల విలువైన బంగారం పట్టివేత

వార్త 2లో



## జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో భారీగా ట్రాఫిక్‌జామ్

వార్త 2లో




వివరాలు 2లో..

## 2024 సంవత్సరం గగన్‌యాన్‌దే

### ఇస్రో ఛైర్మన్ సోమనాథ్

2024 సంవత్సరం తొలిరోజునే భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఎక్స్‌పోశాట్‌ను విజయవంతంగా ప్రయోగించింది. ఇదే ఉత్సాహంతో ఈ ఏడాది మరికొన్ని మిషన్లను చేపట్టనున్నది. ఇందులో కీలకమైన గగన్‌యాన్ మిషన్ సైతం ఉన్నది. గగన్‌యాన్‌తో పాటు ఈ ఏడాది 12 నుంచి మిషన్లను చేపట్టాలని ఇస్రో లక్ష్యంగా పెట్టుకుందని ఇస్రో ఛైర్మన్ ఎస్ సోమనాథ్ తెలిపారు.

# 2024 సంవత్సరం గగన్‌యాన్‌దే

## ఇస్రో చైర్మన్ సోమనాథ్




**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

2024 సంవత్సరం తొలిరోజునే భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఎక్స్‌పోశాట్‌ను విజయవంతంగా ప్రయోగించింది. ఇదే ఉత్సాహంతో ఈ ఏడాది మరికొన్ని మిషన్లను చేపట్టనున్నది. ఇందులో కీలకమైన గగన్‌యాన్ మిషన్ సైతం ఉన్నది. గగన్‌యాన్‌తో పాటు ఈ ఏడాది 12 నుంచి మిషన్లను చేపట్టాలని ఇస్రో లక్ష్యంగా పెట్టుకుందని ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ తెలిపారు. 2024 గగన్‌యాన్ మిషన్‌కు సన్నాహక సంవత్సరమని తెలిపారు. గగన్‌యాన్ మిషన్‌లో భాగంగా ఇస్రో 2023లో అబార్ట్ మిషన్ నిర్వహించింది. ఈ ఏడాది మరో రెండు అబార్ట్ మిషన్లను నిర్వహించనున్నట్లు సోమనాథ్ ప్రకటించారు. రెండు మానవరహిత మిషన్లు.. హెలికాప్టర్ డ్రాప్ టెస్ట్, లాంచ్ ప్యాడ్ అబార్ట్ టెస్ట్ చేపట్టనున్నట్లు వెల్లడించారు. వీటితో పాటు పలు వాల్యుయేషన్ పరీక్షలు సైతం నిర్వహించనున్నట్లు తెలిపారు.

### నింగిలోకి జీఎస్ఎల్వీ..

ఈ ఏడాది జీఎస్ఎల్వీని సైతం ప్రయోగించనున్నట్లు ఇస్రో చైర్మన్ తెలిపారు. ఇన్‌శాట్‌-3డీఎస్, భారత యుఎస్ సంయుక్తంగా నిర్మించిన నిసార్, సెకండ్ జనరేషన్ నావిగేషన్ ఉపగ్రహాలను జీఎస్ఎల్వీ నింగిలోకి మోసుకెళ్లనుందని చెప్పారు. రెండు వాణిజ్య ఉపగ్రహాలను, పీఎస్ఎల్వీ రాకెట్‌తో పలు రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహాలు, ఓ ఎస్ఎస్ఎల్వీ ప్రయోగం సైతం ఉంటాయని వివరించారు. స్క్రామ్ జెట్ ఇంజిన్ పరీక్ష, రీయూజబుల్ లాంచ్ వెహికల్ టెస్ట్‌లను సైతం 2024లో నిర్వహిస్తామన్నారు. ఈ ఏడాది కనీసం 12 మిషన్లను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. హార్డ్‌వేర్ లభ్యతను బట్టి ఈ సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఎక్స్‌పోశాట్‌పై సైతం సోమనాథ్ స్పందించారు. ఇది ఓ ప్రత్యేక మిషన్ అని పేర్కొన్నారు. దీంతో కృష్ణ బిలాలపై మరింత అధ్యయనం చేయనున్నట్లు తెలిపారు. ఒక గతేడాది ప్రయోగించి ఆదిత్య ఎల్‌-1 జనవరి 6న ఎల్‌-1 పాయింట్‌కు చేరుకుంటుందని వివరించారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో రూ.2.9కోట్ల విలువైన బంగారం పట్టివేత

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మార్పులు చోటు చేసుకుంటున్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో హెూంమంత్రిగా మహమూద్ అలీ కొనసాగారు. కానీ సీఎం రేవంత్ రెడ్డి హెూంశాఖను ఎవ్వరికీ ఇవ్వకుండా తన వద్దనే ఉంచుకున్నారు. ఇప్పటికే హైదరాబాద్ నగరంలో డ్రగ్స్ మాఫియాను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించడంతో పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టి ప్రతీ రోజూ డ్రగ్స్ ముఠాను అరెస్ట్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే.. త్జాజాగా శంషాబాద్‌లోని రాజీవ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అక్రమంగా తరలిస్తున్న బంగారాన్ని కస్టమ్స్ అధికారులు సీజ్ చేశారు. విమానాల్లో దుబాయి నుంచి వ్యక్తిన నలుగురి నుంచి ఈ బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇద్దరు మహిళల వద్ద 1865.2 గ్రాముల బంగారాన్ని పట్టుకున్నట్లు తెలిపారు. పట్టుకున్న బంగారం రూ.1.18కోట్ల విలువ ఉంటుందని పేర్కొన్నారు. 16 బంగారు బిస్కెట్లను తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. మరో వ్యక్తి నుంచి 1,100 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు కస్టమ్స్ చెప్పింది. ఈ బంగారం విలువ రూ.69.85లక్షలు ఉంటుందని చెప్పింది. ఈ నెల 30న మహిళ నుంచి 1,632 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నామని దాని విలువ రూ.1.03కోట్ల ఉంటుందని కస్టమ్స్ వివరించింది.

# షర్మిల ఏపీ రాజకీయాల్లో రాణిస్తారు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

వైఎస్సార్టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల ఏపీ రాజకీయాల్లో రాణిస్తారని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు వ్యాఖ్యానించారు. సోమవారం నాడు గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ... షర్మిల ఏపీలో బాగా పని చేస్తారని చెప్పారు. ఆంధ్రలో కాంగ్రెస్ కార్యకర్తలకు శుభవార్త.. పార్టీలోకి షర్మిల ఎంట్రీ అయ్యారన్నారు. తాను గతంలోనే చెప్పా ఎక్కడ పోగొట్టుకున్నారో అక్కడ ఫైట్ చేయాలన్నారు. షర్మిల ఏపీ రాజకీయాల్లోకి వెళ్లాలి అప్పుడే ప్రజల్లో ఆలోచన విధానం మారుతుందన్నారు. ఆంధ్రలో కూడా కాంగ్రెస్ పార్టీ బలపడాలని చెప్పారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోని వారు అన్నదమ్ముళ్లుగా కలిసి ఉందామన్నారు. షర్మిలని ఏపీ కాంగ్రెస్ నేతలు ఆహ్వానిస్తున్నారని చెప్పారు. సోనియా గాంధీ ఆరు గ్యారంటీ స్కీమ్స్ ప్రకటనతో ప్రజలు తెలంగాణలో తమ పార్టీకి పట్టం కట్టారన్నారు. రాజీవ్ గాంధీ ఇంటర్ నేషనల్ 20-20 టోర్నమెంట్ ఫైనల్‌కి రావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని రావాలని ఆహ్వానించినట్లు వి.హనుమంతరావు తెలిపారు.

### వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మెజారిటీ సీట్లు గెలవాలి

తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అన్యాయాన్ని జిల్లాలో సమావేశాలు పెట్టి కేసీఆర్ పై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతని రేవంత్‌రెడ్డి బయటకు తెచ్చారని చెప్పారు. ప్రజలకు మా మీద నమ్మకం ఉందన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మెజారిటీ సీట్లు సోనియా గాంధీకి అప్పగించాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో గెలవడానికి అందరం కష్టపడాలని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి అందరికీ న్యాయం చేస్తారన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు తొందర పడుతున్నారని.. బీఆర్ఎస్ ప్రభుత్వం 3 ఎకరాలు, ఇంటికో ఉద్యోగం అన్నారు ఏ ఒక్కటైన నెరవేర్చారా అని ప్రశ్నించారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారన్నారు. ధరణి పేరు మీద పేదల భూములను కేసీఆర్ ప్రభుత్వం లాక్కుందని మండిపడ్డారు. తాము ఇచ్చిన హామీలు అన్నింటిని నెరవేరుస్తామని హనుమంతరావు పేర్కొన్నారు.

# రేవంత్‌కు కొత్త సంవత్సర శుభాకాంక్షల వెల్లువ



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి**

కొత్త సంవత్సరం రోజున సెక్రటేరియట్‌లో హంగామా కనిపించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ నేతలు, ప్రముఖులు, అధికారులు కలిసి కొత్త సంవత్స శుభాకాంక్షలు తెలిపారు.. మంత్రి సీతక్క రేవంత్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రేవంత్‌కు ఇందిరా గాంధీ ఫోటోను గిఫ్ట్‌గా ఇచ్చారు. మాజీ మంత్రి షబ్బీర్ అలీ రేవంత్ రెడ్డిని కలిసి న్యూ ఇయర్ విషెస్ చెప్పారు. రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సిఎం కు విషెస్ చెప్పి మొక్కను బహుకరించారు.. స్పీకర్ ప్రసాద్ కుమార్ , మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే యశస్విని తదితరులు రేవంత్ కు పూల బొకే ఇచ్చి ఆంగ్ర సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు.. అంతకుముందు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఆయన నివాసంలోని సిబ్బంది. నూతన సంవత్సరం సందర్భంగా సచివాలయం వద్ద రేవంత్ రెడ్డి ఫ్లెక్సీలను భారీగా ఏర్పాటు చేశారు.



# శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు మెట్రో లైన్



### ఆ రూట్లలో మెట్రో, ఫార్మాసిటీ రద్దు చేయడం లేదు
### రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్డు మధ్య ప్రత్యేకంగా క్లస్టర్లు
### జీరో కాలుష్యంతో ఈ క్లస్టర్లు
### యువతకు శిక్షణ కోసం ప్రత్యేక విశ్వవిద్యాలయాలు
### విదేశాలకు వెళ్లే యువతకు ఓరియంటేషన్ ఇప్పిస్తాం
### జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తా
### అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఎంజీబీఎస్ నుంచి పాతబస్తీ మీదుగా శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు మెట్రో లైన్ ఉంటుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం నాడు సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. మెట్రో, ఫార్మాసిటీ కానీ రద్దు చేయడం లేదని.. ప్రజాప్రయోజ నాలను దృష్టిలో ఉంచుకుని స్ట్రీమ్ లైన్ చేస్తున్నామని చెప్పారు. ఎయిర్‌పోర్టుకి గత ప్రభుత్వం ప్రతిపాదించిన రూట్లతో పోలిస్తే ఇప్పుడు దూరం తగ్గుంతుందని అన్నారు. ఎయిర్‌పోర్టు వరకు 32 కిలోమీటర్లు వస్తుందన్నారు. నాగోల్ నుంచి ఎల్బీనగర్, ఓఎస్ హాస్పిటల్ మీదుగా చాంద్రాయణగుట్ట వద్ద ఎయిర్‌పోర్టుకి వెళ్లే మెట్రోలైన్‌కి లింక్ చేస్తామన్నారు. మియాపూర్ నుంచి అవసరమైతే రామచంద్ర పురం వరకు... అవసరమైతే మైండ్ స్పేస్ వరకు ఉన్న మెట్రోని ఫైనాన్సిల్ డిస్ట్రిక్ట్ వరకు పొడిగిస్తాం. గచ్చిబౌలి ఏరియా నుంచి ఎయిర్‌పోర్టుకి మెట్రోకి వెళ్లేవారు దాదాపు ఉండరని చెప్పారు. తాము కొత్తగా ప్రతిపాదిస్తున్న మెట్రో లైన్స్ గత ప్రభుత్వం ప్రతిపాదించిన మొత్తం కంటే తక్కువ అవుతుందని తెలిపారు. ఫార్మాసిటీని అంచలంచలుగా రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్డు మధ్య ప్రత్యేకంగా క్లస్టర్లను ఏర్పాటు చేస్తామని చెప్పారు. జీరో కాలుష్యంతో ఈ క్లస్టర్లు ఏర్పాటు చేస్తామన్నారు. అక్కడి పరిశ్రమల్లో పనిచేసే వాళ్లకి అదే ప్రాంతాల్లో గృహనిర్మాణం కూడా ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

### యువతకు శిక్షణ కోసం ప్రత్యేక విశ్వవిద్యాలయాలు

అక్కడి వాళ్లు ఎవ్వరు కూడా హైదరాబాద్ వరకు రాకుండా అన్ని ఏర్పాట్లు ఉండేటట్లు క్లస్టర్లు ఉంటాయని చెప్పారు. గతంలోని సీఎం క్యాంపు కార్యాలయాన్ని స్టేట్ గెస్ట్ హౌస్‌గా మారుస్తామన్నారు. యువతకు అవసరమైన స్కిల్స్ పెంచేందుకు ప్రత్యేక విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రమాణాలు కలిగిన ప్రముఖ పారిశ్రామిక వేత్తల ద్వారా ఈ స్కిల్స్‌పై శిక్షణ ఉంటుందన్నారు. సాధారణ డిగ్రీలకు ఉండే అర్హతలన్నీ ఉంటాయని.. స్కిల్స్ అదనంగా ఉంటాయని చెప్పారు. అక్కడ నుంచి బైటకి వెళ్లేవాళ్లకి క్యాంపస్‌లోనే ఎంపిక ఉంటుందన్నారు. ఇప్పటికే అధికారాన్ని వికేంద్రీకరించామని తెలిపారు. మంత్రులను ఉమ్మడి జిల్లాలకు ఇన్‌చార్జిలుగా బాధ్యతలు అప్పగించినట్లు చెప్పారు. 100 బెడ్స్ ఆస్పత్రి ఉన్న చోట నర్సింగ్ కళాశాల ఉంటుందన్నారు. విదేశాలకు వెళ్లే యువతకు ఓరియంటేషన్ ఇప్పిస్తామని.. ఆయాదేశాలకు అవసరమైన మ్యాన్ పవర్‌ను ప్రభుత్వం ద్వారా అందిస్తామని చెప్పారు. ఇందువల్ల యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తామని చెప్పారు. యువతకు ఆసక్తి కలిగిన విభాగాల్లో శిక్షణ ఇప్పిస్తామని.. చాలా మంది సీనియర్ అధికారులు ప్రావీణ్యం కలిగిన వారికి శిక్షణ ఇప్పించే అవకాశం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

### జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తా

3వ తేదీన పీసీసీ విస్తృతస్థాయి సమావేశం ఉందని చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు పదవులు ఇస్తామన్నారు. పార్టీ కోసం పనిచేసిన వారితో నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తామన్నారు. తనకు దగ్గర, బంధువులనో పదవులు ఇచ్చేది ఉండదన్నారు. తాను ఏది చేసినా విస్తృతస్థాయి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పదవులు భర్తీ చేస్తానని చెప్పారు. పార్టీ కోసం పని చేసిన వారికీ పదవులు ఇస్తామన్నారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ భర్తీ చేసిన తర్వాత జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. హైదరాబాద్ కమిషనరేట్లకు కమిషనర్లను నియమించామని వారికీ అవసరమైన మ్యాన్‌పవర్‌ను వాళ్లే ఎంపిక చేసుకుంటారని చెప్పారు. శాఖలకు ప్రతిభ కలిగిన అధిపతులను నియమిస్తానని వాళ్ల పరిధిలో అవసరమైన అధికార్లను నియమించుకుని యంత్రాంగం సక్రమంగా పనిచేసేటట్లు చూసుకోవాలని సూచించారు. అధికార్ల నియామకాల్లో సామాజిక న్యాయం కూడా జరిగేట్లు చూస్తామన్నారు. సంస్కరణలు తీసుకొచ్చి స్ట్రీమ్ లైన్ చేసే పనిలో ఉన్నట్లు తెలిపారు. తన వద్ద చెప్పేది ఒకటి చేసేది ఒకటి ఉండదన్నారు. జర్నలిస్టులకు సంబంధించి సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని.. ఇప్పటి నుంచి వందరోజుల్లో పరిష్కరిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో భారీగా ట్రాఫిక్‌జామ్



**హైదరాబాద్ :**

హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ ఏరియాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కొత్త సంవత్సరం ప్రారంభం వేళ పెద్దమ్మ గుడి, టీటీడీ ఆలయం, జగన్నాథ ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ఈ ఆలయాల వద్ద కిలోమీటర్‌కు పైగా వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. భక్తులు కూడా బారులు తీరారు. సీఎం వచ్చే మార్గం కావడంతో ట్రాఫిక్ పోలీసులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ట్రాఫిక్‌ను క్లియర్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ట్రాఫిక్ పోలీసులకు వాహనదారులు సహకరించాలని కోరుతున్నారు.

# చలిగుప్పిట్లో అందాల శ్రీనగర్.. భారీగా పతనమైన ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

భూతల స్వర్గం జమ్మూకశ్మీర్ మంచు గుప్పిట్లో చిక్కుకుంది. దీంతో పలు ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు అత్యంత కనిష్ట స్థాయికి పడిపోయాయి. కొన్ని ఏరియాల్లో అయితే మైనస్ డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పతనమయ్యాయి. దాంతో అక్కడి సరస్సులు, కొలనుల్లోని నీరు గడ్డకట్టింది. జమ్మూకశ్మీర్‌లోని పలు ప్రాంతాల్లో మైనస్ డిగ్రీల్లో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అందాల శ్రీనగర్‌లో ఉష్ణోగ్రతలు మైనస్ 5.2 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయినట్లు అధికారులు సోమవారం వెల్లడించారు. దక్షిణ కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలో గల పహల్గామ్‌లో కూడా ఉష్ణోగ్రతలు మైనస్ 5.7 సెల్సియస్‌కు పడిపోయాయి. ఖాజిగుండ్‌లో మైనస్ 3.6 డిగ్రీల సెల్సియస్, కోకెర్‌నాగ్ పట్టణంలో కనిష్టంగా మైనస్ 1.7 డిగ్రీల సెల్సియస్, కుప్వారాలో ఉష్ణోగ్రతలు కనిష్టంగా మైనస్ 4.5 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి. ఉష్ణోగ్రతలు పడిపోవడంతో పర్యాటక ప్రాంతమైన దాల్ సరస్సులో చలి తీవ్రతకు నీరు గడ్డకడుతోంది. ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయిలో నమోదవడంతో సందర్శకులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మొత్తంగా అందాల శ్రీనగర్ చలి గుప్పిట్లో వణుకుతోంది.



# పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా నూతన సంవత్సర సంబురాలు






**వరంగల్, అక్షిత బ్యూరో:**

నూతన సంవత్సర వేడుకలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం నుండి పోలీసులు, వివిధ రంగాలకు చెందిన అధికారులు, ప్రజలు, పాఠశాల చిన్నారులు, మీడియా ప్రతినిధులు పోలీస్ కమిషనరేట్ కార్యాలయమునకు చేరుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముందుగా డిసిపిలు, అదనపు డిసిపిలతో కల్సి కేక్ కట్ చేసారు. అనంతరం జోన్లవారిగా పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు ప్రభుత్వ ఉద్యోగ సంఘం నాయకులు, పోలీస్ అధికారుల సంఘం నాయకులు, వివిధ పాఠశాలకు చెందిన విద్యార్థులు, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు, మీడియా ప్రతినిధులతో పాటు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్‌బాషా షేక్ పోలీస్ కమిషనర్ మర్యాదపూర్వకంగా కలుసుకోని పుష్పాగుచ్చాలు, పూల మొక్కలు మిఠాయిలను అందజేసి నూతన సంవత్సర శుకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడతూ ముందుగా అధికారులకు నూతన సంవత్సర శుభకాంక్షలు తెలియజేస్తూ, తాము అనుకున్న లక్ష్యాలు సాధించాలని, మరింత ఉత్సహంగా విధుల్లో రాణిస్తూ శాంతి భద్రతలను నియంత్రించడంలో అనుక్షణం మరింత శ్రమించాల్సి వుంటుందని. అలాగే ప్రజలకు పోలీసులపై మరింత నమ్మకం కలిగించే రీతిలో పారదర్శకంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ వేడుకల్లో డిసిపిలు రవీందర్, అబ్దుల్ బారి, సీతారాం, అదనపు డిసిపిలు రాగ్యానాయక్, సంజీవ్,సురేష్‌తో పాటు ఏసిపిలు, ఆర్.ఐలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలతో పాటు ఇతర విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గోన్నారు.

## అయోధ్యలో పూజించిన అక్షింతలు ఇంటింటికీ అందజేత



**వరంగల్, అక్షిత బ్యూరో:**

అయోధ్య నుండి వచ్చిన అక్షింతలను విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో వరంగల్ పోచమ్మ మైదాన్ లో ఇంటింటికి పంపిణీ చేసిన రామ జన్మభూమి ట్రస్ట్ సభ్యులు రాఘవులు. కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ బసవరాజ్ కుమారస్వామి దంపతులు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పొగ మంచు వలన ప్రజలు జాగ్రత్తగా ఉండాలి..చైర్మన్ రాములు గౌడ్





**అక్షిత న్యూస్ మాడుగుల పల్లి:**

మండలంలో పిఎసిఎస్ చైర్మన్ జేరిపోతుల రాములు గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత రెండు రోజులుగా కురుస్తున్న పొగ మంచు మరో రెండు, మూడు రోజులు కురిసే అవకాశం ఉంది పొగమాంచు కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పొగ మంచుతో మండల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. తెల్లవారుజామున విశాఖ కంపెనీ, రెడ్డి ల్యాబ్ కంపెనీ ఉద్యోగులు, వ్యవసాయదారులు, పొలం పనులకు వెళ్లేవారు కరెంటు పట్ల మరియు వివిధ పనులపై బయటకు వెళ్లే వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే రాష్టంలో ఈ సంవత్సరం హైదరాబాద్ లోని ఉస్మానియా ఆసుపత్రిలో తొలి కరోనా కేసు మరణం నమోదైనది అందుకని ప్రజలు రద్దీగా ఉండే ప్రదేశాల్లో, మార్కెట్, సంతలో కరోనా పట్ల తగిన జాగ్రత్తలు మాస్క్, శనిటైజర్ లను తీసుకోవాలని ఆయన సూచించారు. మండల ప్రజల అందరికీ ఆంగ్ల నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలపడం జరిగింది.

## జాతీయస్థాయి బేస్ బాల్ పోటీలకు గొర్రెకుంట విద్యార్థి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఇటీవల తొర్రూర్ లో జరిగిన రాష్ట్రస్థాయి బేస్ బాల్ పాఠశాలల ఎంపిక పోటీలలో 17 సంవత్సరాల కేటగిరీ లో గొర్రెకుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి బి.నందిని పాల్గొని తన క్రీడా ప్రతిభతో ఈ నెల జనవరి 2 నుండి 5వ వరకు చత్తీస్ ఘడ్ బిలాస్పూర్ లో జరుగు జాతీయస్థాయి క్రీడలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతిర్మయి, పి.ఇ.టి. రఘువీర్ తెలిపారు.ఎంపికైన విద్యార్థినిని ప్రధానోపాధ్యాయులు స్థానిక కార్పోరేటర్ మనోహర్ ,విద్యాకమిటి చైర్మన్ కుమారస్వామి పాఠశాల ఉపాధ్యాయ బృందం గ్రామస్థులు ,పూర్వ విద్యార్థులు అభినందించారు.



## పైనంపల్లి లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామంలో కల్వరి ప్రార్థన మందిరంలో క్రైస్తవ సహోదరులు చర్చిలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు యడవల్లి సైదులు మండల యువజన కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు సొసైటీ వైస్ చైర్మన్ కలకుంట్ల శ్రీను రెడ్డిమళ్ళ వెంకటరెడ్డి సొసైటీ డైరెక్టర్ యడవల్లి తిరపయ్య మల్లెల రామాచారి కొత్తా భద్రయ్య మల్లెల ఉపేంద్ర చారి యడవల్లి ఉపేందర్ కారంగుల ఆంజనేయులు భీమాల ఉపేందర్ భీమాల తిరుపతిరావు యడవల్లి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

### రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి అన్నారు. సిరిపురం గ్రామంలో రైతు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించి మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామిలు అమలు చెయాలన్నారు. ఎరువులు,పురుగుల మందుకు తెచ్చిన అప్పులు పెనుభారం అవుతుంది రైతు బరోసా ఎకరానికి 15000 రూ. వెంటనే విడుదల చేయాలన్నారు. రబీ సిజన్ ప్రారంభం కావడంతో అప్పులు చేసి మళ్ళీ పెట్టుబడి పెట్టాల్సి వస్తుంది.రెండు లక్షల రూపాయల ఋణ మాఫీ చేయాకపోవడంతో మళ్ళి పెట్టుబడికి కొత్త ఋణాలు ఇవ్వడం లేదు. మ్యానిఫెస్టోలో పెట్టిన విదంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే మద్దతు దరకు అదనంగా ఐదు వందల రూపాయలు బోనస్ ఇవ్వాలని అన్నారు. నకిలీ విత్తనాలు పురుగుల,పురుగులమందు అమ్మే వారిని గుర్తించి పిడి యాక్టు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రైతు భీమా 59 సం. నుండి 75 సం. పెంచాలని అదేవిదంగా జిల్లాలో చిన్న నీటీ వనరులైన దర్మారెడ్డి,పిలాయిపల్లి,బునాదిగిని కాల్వలు పూర్తి చేసి రైతాంగానికి నీరందివ్వాలని అన్నారూ ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు అంబటి సురేందర్ రెడ్డి,బల్గూరి అంజయ్య, అంబటి మల్లారెడ్డి,బీరప్ప,కందుల యాదిరెడ్డి,కూనూరు వెంకటేశం,కూనూరు గణేష్,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వాలు కృషి చేయాలి



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డులో ఉచిత ప్రవేశం కల్పించి.పెండింగ్ లో ఉన్న క్లైంలను పూర్తి చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం(సిఐటియు) జిల్లా అధ్యక్షులు గొరిగె సోములు అన్నారు. రాసాల రమేష్ అధ్యక్షతన జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశంలో మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. భవన నిర్మాణ కార్మికులకు ద్విచక్ర వాహనాలు అందించి బడ్జెట్ లో కేటాయించిన నిధులను పూర్తి స్థాయిలో ఖర్చు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాసాల రమేష్, గొరిగె ఆది మల్లయ్య ,గొరిగ మల్లేష్ ,దుర్గ నరసింహ ,కొల్లూరు నాగరాజు ,తరిగొప్పుల వెంకటరెడ్డి ,తన్నీరు కృష్ణారావు ,నూకల సైదులు,వల్లూరు ఐలయ్య ,నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## లేబర్ హాలిడేస్ క్యాలెండర్ ఆవిష్కరణ

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వివిధ షాపులలో పనిచేస్తున్న గుమాస్తా కార్మికుల లేబర్ హాలిడేస్ 2024 నూతన సంవత్సర ప్యాకెట్ క్యాలెండర్ ను ఆల్ షాప్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కరీమాబాద్ ఎస్బిఐ బ్యాంకు వద్ద సిఐటియు వరంగల్ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభం చేశారు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన నేషనల్ ఫెస్టివల్ 9 హాలిడేస్ లను తప్పనిసరిగా వినియోగించుకోవాలని అలాగే కార్మికుల రావాల్సిన హక్కులను బోనస్ సర్వీసు కనీస వేతనం నెలకి 26 వేల రూపాయలు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా సాధించుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బట్టల షాపు గుమాస్తా నాయకుడు పెద్దం కుమారస్వామి కిరాణం గుమాస్తా సంఘం నాయకు లో మనోహర్ రాజ్ కుమార్ యాకూబ్ పాషా మహబూబ్ ఆటో అండ్ ట్రాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు మద్దూరు రవీందర్ మల్లేశం మురళి అమాలి సంఘం నాయకు లు యాదగిరి సదానందం మార్గం కిరణ్ రాఘవరెడ్డి పాల్గొన్నారు.



## యువతిపై గ్యాంగ్ రేప్ కి పాల్పడినా పది మంది నింధితులను కఠినంగా శిక్షించాలి

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**



ఏపిలోని వైజాగ్ లో ఓ యువతిపై ఆమె ప్రేమికుడు తో పాటు పదిమంది గ్యాంగ్ రేప్ కు పాల్పడిన నింధితులను కఠినంగా శిక్షించాలని సఖి జాతీయ మహిళా మండలి నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ డిమాండ్ చేశారు.ఇలాంటీ దారుణ ఘటన విశాఖ జిల్లాలో చోటుచేసుకుంది.ఆ యువతిని నగరంలోని పలు లాడ్జిలకు తీసుకెళ్లి ఈ అరాచక పర్వం కొనసాగించారు.రేప్ తర్వాత బాధిత యువతి భయముతో ఒడిశాకు పారిపోయింది. యువతి తండ్రి మిస్సింగ్ కేసు నమోదు చేయగా పోలీసులు ఆమెను ట్రేస్ చేసి విచారించడంతో ఈ దారుణం వెలుగులోకి వచ్చిందన్నారు.పలువురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ప్రేమికుడు తో సహా యువతిపై పదిమంది గ్యాంగ్ రేప్ చేసిన వారిని పబ్లిక్ లో ఎన్కౌంటర్ చేయాలని లేదా వారికి జీవిత ఖైది శిక్ష విధించాలని సఖీ జాతీయ మహిళా మండలి నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ డిమాండ్ చేశారు.

## ఘనంగా మండల యువజన కాంగ్రెస్ నాయకుని జన్మదిన వేడుకలు



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండల యువజన కాంగ్రెస్ నాయకుడు ఏటేల్లి పరమేష్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలను పురస్కరించుకొని నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సంధ్బంగా ఎమ్మెల్యే వేముల వీరేశం కేక్ కట్ చేసి స్వీట్ తినిపించి పరమేష్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగుల వెంకట్ రాజారెడ్డి గారు గుత్తా నర్సిరెడ్డి గారు జినుకల ప్రభాకర్, గోదాసు పృధ్వి రాజ్ గారు ,ఎండీ రెహన్, సాల్వేరు లింగం, గోదాసు భాస్కర్, కేస కిరణ్, నోముల ప్రవీణ్ కుమార్, మోటె క్రాంతి, పల్లపు రవి, సతీష్, బట్టే సంతోష్,రవి ,బట్టే సంతోష్, మల్లం శివ గౌడ్ శిరబోయిన రవి సతీష్ గణేష్ సైదులు రవి సురేష్ శరత్ పబ్బు మచెందర్ తదితరులు పాల్గొన్నారు.

## కోలా జనార్ధన్ పటేల్ మృతికి సంతాపం తెలిపిన బిజేపి శ్రేణులు



**వరంగల్, అక్షిత బ్యూరో:**

కోలా జనార్ధన్ మృతి పట్ల దిగ్భ్రాంతి చెందిన బిజేపి శ్రేణులు ఈ సందర్భంగా బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు మాజీ కార్పొరేటర్ రామలింగం మాట్లాడుతూ కోలా జనార్ధన్ పటేల్ విద్యార్థి దేశ నుండి ఆర్ఎస్ఎస్ సంఘం నుంచి రాజకీయ రంగ ప్రవేశం చేశారనీ బిజెపి పార్టీ బలంపేతం చేయడానికి మారుమూల గ్రామాలకు సైతం పార్టీని విస్తరింపజేశారనీ సర్పంచ్,బిజెపి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారనీ తదనంతరం టిఆర్ఎస్ పార్టీలో చేరి జిల్లా అధ్యక్షుడిగా కూడా పని చేశారని ఏ పార్టీలో ఉన్న తన చిత్త శుద్ధిగా ప్రత్యేకత చాటు కునేవారని అలాంటి నాయకుడు హఠాత్ మరణం చెందడం చాలా బాధాకరమని వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ధైర్యాన్ని కలిగించాలని కోరుకుంటున్నట్లు తెలిపాడు ఈ కార్యక్రమంలో తోపుచర్ల కిషన్ రావు , ప్రభావతి, జింకల లక్ష్మణరావు , కోల రాజేందర్ ,కోల సురేందర్, చిరంజీవి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వీరేశంకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు




**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు రామన్నపేట మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం క్యాంపు కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పూల బోకెలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారులు

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**



తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల ఫోరం ఖమ్మం జిల్లా తరఫున షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు కస్తాల సత్యనారాయణ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ డిబిసిడిఓ గుడికందుల జ్యోతి లను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు వసతి గృహ సంక్షేమ అధికారులు అందరికీ శుభాకాంక్షలు తెలిపి వచ్చిన వారికి మిఠాయిలు తినిపించారు.ఈ నూతన సంవత్సరంలో ఎలాంటి ఆటంకాలు లేకుండా హాస్టల్స్ నడిపించాలని చెప్పారు.ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు కార్యదర్శి యన్ నాగేశ్వరరావు సత్తుపల్లి డివిజన్ ఏ ఎస్ డబ్ల్యూ ఓ పి లక్ష్మీనారాయణ అసోసియేటెడ్ అధ్యక్షులు యం వీరయ్య ఉపాధ్యక్షులు కె వీరభద్రరావు కల్చరల్ సెక్రటరీ యన్ విజయ ఈసీ మెంబర్స్ యం వెంకట కృష్ణయ్య అర్ నాగరాజు వసతి గృహ సంక్షేమ అధికారులు బజ్జురి వెంకటేశ్వరరావు యస్ వెంకట్ రెడ్డి జె వేణు షేక్ దర్గాభీ సిహెచ్ కృష్ణ టీ స్టాలిన్ జి కరుణాకర్ పి కృష్ణ అర్ ఓదెలు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

**సంపాదకీయం...**

# ముందున్నది మహా సమరం



ఇజ్రాయిలీ వార్ మెషిన్ గాజాలో పాలస్తీనీయులను ఊచకోత కోస్తున్న కారు చీకట్లతో 2023 సంవత్సరం ముగుస్తోంది. దాదాపు మూడు నెలలుగా గాజాపై ఇజ్రాయెల్ సాగిస్తున్న క్రూరమైన దురాక్రమణపూరిత దాడులకు ఇంతవరకు (డిసెంబర్ 23 వరకు) 21,672 మంది మరణించారు, వీరిలో 8,000కి పైగా పిల్లలే ఉన్నారు.మరో 56,165 మంది గాయపడ్డారు బాంబు దాడుల్లో కుప్పకూలిన భవన శిథిలాల కింద సమాధి అయినవారు ఎంత మంది ఉంటారో చెప్పలేని స్థితి.పాలస్తీనియన్లపై ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధానికి అమెరికా పూర్తిగా మద్దతు ఇస్తున్నది, అక్టోబర్ 7న ఘర్షణ ప్రారంభమైనప్పటి నుండి ఇజ్రాయెల్‌కు పెద్దయెత్తున ప్రాణాంతకమైన ఆయుధాలు, సామగ్రిని పంపింది. ఇప్పటికీ పంపిస్తున్నది. తక్షణమే కాల్పుల విరమణను కోరే ఏ తీర్మానాన్నీ ఐరాస భద్రతామండలిలో అమెరికా అనుమతించడం లేదు. తన వీటో పవర్‌ను ఉపయోగించి వాటిని అడ్డుకుంటున్నది. ఇజ్రాయెల్‌కు అమెరికా ప్రభుత్వం గట్టి మద్దతుగా నిలవడంలో ఎలాంటి ఆశ్చర్యం లేదు. కానీ, భారత్ తీసుకున్న వైఖరే విడ్డూరంగా ఉన్నది. ఇజ్రాయెల్ చర్యలకు పూర్తి మద్దతు ప్రకటించడం ద్వారా మోడీ ప్రభుత్వం ఆ దేశానికి అనుకూలంగా పూర్తిగా మొగ్గింది. ఆ మొగ్గు ఎంతవరకు వెళ్లిందంటే అక్టోబరులో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో కాల్పుల విరమణకు పిలుపునిచ్చిన తీర్మానానికి భారత్ మద్దతు నిరాకరించేంతదాకా వెళ్లింది. కాల్పుల విరమణకు పిలుపునిచ్చే తీర్మానం డిసెంబర్‌లో రెండవ సారి జనరల్ అసెంబ్లీ ముందుకు వచ్చినప్పుడు మాత్రం భారతదేశం అయిష్టంగానే దానికి అనుకూలంగా ఓటు వేసింది. అలా చేయకపోతే ఆసియాలో భారత్ ఒంటరిపాటు అయి ఉండేది. ఎందుకంటే ఆసియాలోని అన్ని దేశాలూ కాల్పుల విరమణకు అనుకూలంగా ఓటు వేశాయి.

2023 మోడీ ప్రభుత్వ రెండవ పర్యాయంలో చివరి సంవత్సరం అన్న విషయం తెలిసిందే. భారత ప్రజాస్వామ్యం, లౌకికవాదం, ఫెడరలిజానికి ఊపిరాడని స్థితిలో మరో ఏడాది గడిచిపోయింది. పార్లమెంటును కొత్త భవనంలోకి మార్చడం దాని కొత్త అవమానకరమైన స్థితికి ప్రతీక. ఈ ఏడాది చివరి పార్లమెంటు సమావేశంలో ప్రతిపక్షాలకు చెందిన 146 మంది పార్లమెంటు సభ్యులను సస్పెండ్ చేయడం పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని మోడీ ప్రభుత్వం ఎలా కుళ్లబొడుస్తున్నదో తెలియజేస్తున్నది.భారత దేశ లౌకిక రాజ్య స్వభావాన్ని నాశనం చేసే ప్రక్రియ ఎంత వేగంగా సాగిపోతున్నదీ ఇది తెలియజేస్తున్నది. న్యాయవ్యవస్థ లోపాయికారీ సహకారంతో, కాశీ, మథురలోని అసలు మత ప్రదేశాలను సవాల్ చేసి, వాటిని తిరిగి తెరచి, పరిశీలించడం జరుగుతున్నది. . అయోధ్యలోని రామ మందిర ప్రారంభ కార్యక్రమాన్ని కొత్త సంవత్సరంలో ప్రభుత్వ ప్రాయోజిత వేడుకగా నిర్వహించబోతున్నది.బిజెపి పాలిత రాష్ట్రాల్లో, మైనారిటీలను ద్వితీయ శ్రేణి పౌరుల స్థాయికి దిగజార్చేందుకు, ఆవు లేదా గొడ్డు మాంసం రవాణా చేస్తున్నారనో మరొకటనో ఆరోపించి వారిపై మూక దాడులు చేసి కొట్టి చంపడం లాంటివి నిత్యకృత్యంగా మారిపోయాయి.. ముస్లింలపై గో గూండాల దాడులకు బుల్డోజర్ ఒక సంకేతంగా మారింది.మే నెల నుండి మణిపూర్ అత్యంత ఘోరమైన జాతి ఘర్షణలను చూసింది. ఏడు నెలల తర్వాత కూడా, లోయ, కొండ ప్రాంతాల మధ్య బఫర్ జోన్‌లో భద్రతా బలగాలతో మెయితీ, కుకీల మధ్య జాతి విభజన కొనసాగుతూనే ఉంది. ఈ ఆస్తుల విధ్వంసానికి బిజెపి ముఖ్యమంత్రి పక్షపాత రాజకీయాలే కారణం గనుక ఆయనే దీనికి బాధ్యత వహించాలి. అన్ని సామాజిక తరగతులతో చర్చలు జరిపి దీనికి రాజకీయంగా పరిష్కారం చూపడంలో కేంద్రం విఫలమైంది. సున్నితమైన జాతుల ప్రాంతంలో మెజారిటీ రాజకీయాల వల్ల జరిగే విధ్వంసానికి మణిపూర్ నిలువెత్తు నిదర్శనం.2023లో ఫెడరలిజం తీవ్ర దాడికి గురైంది. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల గవర్నర్లు రాష్ట్ర ప్రభుత్వాల వ్యవహారాల్లో మరింత దూకుడుగా జోక్యం చేసుకోవడం, చట్టాలు చేసే రాష్ట్ర శాసనసభ హక్కులను నిరాకరించడం వంటివి చేస్తున్నారు. ఆర్టికల్ 370 రద్దుపై సుప్రీం కోర్టు తీర్పు, జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాన్ని కూల్చివేసి రెండు కేంద్రపాలిత ప్రాంతాలను ఏర్పాటు చేయడానికి రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ను ఉపయోగించడంపై తీర్పు ఇవ్వడానికి న్యాయమూర్తులు నిరాకరించడం వంటి చర్యలు ఫెడరల్ సూత్రాల దారుణ ఉల్లంఘనకు న్యాయపరమైన చట్టబద్ధత ముద్ర వేశాయి.జిడిపి వృద్ధి గణాంకాలను ఉటంకిస్తూ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ భారత్ అని మోదీ ప్రభుత్వం టామ్‌టామ్ వేసుకుంటోంది. కానీ, తలసరి జిడిపి పరంగా చూసే& భారత్ 2023లో 2600 డాలర్లతో జి20 దేశాలలో అట్టడుగు స్థానంలో ఉంది. ఇంకా, ఏ వద్ధి రేటు నమోదు అయినా అది పెరిగిన ఉపాధి కిందికి మారలేదు. తాజా సిఎంఐఇ డేటా ప్రకారం, ఈ ఏడాది అక్టోబర్‌లో నిరుద్యోగిత రేటు 10.05గా ఉంది, ఇది గడచిన 21 నెలల్లో అత్యధికం. అందులోనూ యువతలో నిరుద్యోగిత 23.22 శాతంగా ఉంది.నిత్యావసర సరుకుల ధరలు, ముఖ్యంగా ఆహార పదార్థాల ధరలు ఆకాశాన్నంటుతూ పేద ప్రజల నడ్డి విరుస్తున్నాయి. వాస్తవ వేతనాలు క్షీణించడం, ఆకాశాన్నంటుతున్న ధరల, అంతులేని నిరుద్యోగంతో ప్రపంచ ఆకలి సూచీలో భారతదేశం యొక్క ర్యాంకింగ్ 125 దేశాలలో 111కి పడిపోయింది.కార్పొరేట్-కమ్యూనల్ అపవిత్ర పొత్తు 2023లో కొట్టొచ్చినట్టు కనిపించింది. హిండెన్‌బర్గ్ రీసెర్చ్ కంపెనీ అదానీ గ్రూప్ కార్పొరేట్ మోసాన్ని, స్టాక్ మానిప్యులేషన్‌ను బయటపెట్టడంతో అది అంతర్జాతీయ వార్తగా మారింది. కానీ మోడీ ప్రభుత్వం నిస్సిగ్గుగా గౌతమ్ అదానీకి రక్షణగా నిలిచింది. తనకు అత్యంత సన్నిహితుడైన ఆశ్రిత పెట్టుబడిదారునిపై తీవ్రమైన దర్యాప్తు జరపడానికి మొండిగా నిరాకరించింది. అదానీపై దాడిని భారతదేశంపై దాడిగా హిందూత్వ ప్రభుత్వం భావిస్తున్నది. మోదీ ప్రభుత్వం బడా పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం మోడీ ప్రభుత్వం పాటుపడుతున్నది. దీని ఫలితంగా ఆదాయ, సంపద అసమానతలు శిఖర స్థాయికి చేరాయి. జనవరి 2023లో విడుదల చేసిన ఆక్స్‌ఫామ్ నివేదిక ప్రకారం , సంపన్నులైన ఒక శాతం మంది దేశ సంపదలో 40 శాతానికి పైగా కలిగి ఉన్నారు.

## ఆలస్యం.. అమృతం.. విషం

### సొంతింటి కల సాకారంలో జాప్యం తగదు

రియల్ ఎస్టేట్ ధరలు ఆకాశాన్నంటుతున్నా యి. దేశంలో ఎక్కడ చూసినా ట్రెండ్ ఇలానే ఉంది. హైదరాబాద్ విషయానికే వస్తే.. అపార్ట్‌మెంట్లలో ఫ్లాట్ ధర ఒక్కో చదరపు అడుగు సగటున రూ.6,500-7,000 మధ్య పలుకుతున్నది. గత ఏడాదితో పోల్చితే ధరలు కనిష్ఠంగా 15 శాతం నుంచి గరిష్ఠంగా 25 శాతం వరకూ పెరిగినట్టు లెక్కలు చెప్తున్నాయి. మరోవైపు ఆర్బీఐ వడ్డీరేట్లను తగ్గించేందుకు తటపటాయిస్తూనే ఉన్నది. వీటన్నిటి నడుమ వేచిచూసే ధోరణి.. సొంతింటి కలను కలగానే మిగిల్చేలా ఉన్నది. ప్రతీ ఒక్కరి జీవితంలో సొంతిల్లు అనేది ఓ పెద్ద కలే మరి. అయితే రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో చోటుచేసుకుంటున్న అనూహ్య మార్పులు.. సామాన్యులకు ఈ కలను అంతకంతకూ దూరం చేస్తూనే ఉన్నాయి. ఆశల పల్లకిలో ఊరేగే మధ్యతరగతి వర్గాలైతే.. ధరలు దిగివస్తాయ్, రుణాలపై వడ్డీరేట్లు తగ్గుతాయ్ అన్న అంచనాల్లోనే ఉండిపోతున్నాయి. కానీ ప్రస్తుత మార్కెట్ ట్రెండ్‌ను చూస్తే.. ఇదంత ఈజీ కాదని చెప్పకనే చెప్తున్నది. ద్రవ్యోల్బణానికి బ్రేకులు పడితేనే వడ్డీరేట్లు తగ్గిస్తామని ఆర్బీఐ మొండికేసి కూర్చున్నది మరి. దీంతో అటు ఇండ్ల రేట్లు, ఇటు గృహ రుణాలపై వడ్డీరేట్లు క్రమేణా భారంగా మారుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో వినియోగదారుడు వెయిట్ అండ్ వాచ్ మోడ్‌లోనే ఉంటే లాభం కన్నా నష్టమే ఎక్కువ.

**గత పదేండ్లలో..**

గడిచిన దాదాపు పదేండ్లలో నాటి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, కల్పించిన మౌలిక వసతులు.. రియల్ ఎస్టేట్‌ను ముఖ్యంగా హైదరాబాద్, దాని చుట్టుపక్కల ప్రాంతాల మార్కెట్‌ను పరుగులు పెట్టించాయి. దీంతో గత ఏడాదితో పోల్చితే ధరలు ఏకంగా 24 శాతం పెరిగినట్టు తేలింది.

**రేట్లు తగ్గుతాయా..?**

రియల్ ఎస్టేట్ ధరలు మున్ముందు కొంతమేర తగ్గుతాయనుకునేవాళ్ల సంఖ్య ఉన్నా.. నిజానికి అది కష్టమనేది ఇండస్ట్రీ మాట. కరోనా తర్వాత లేబర్ కాస్ట్ విపరీతంగా పెరిగిపోయింది. దీనికితోడు సిమెంట్, స్టీల్‌సహా ఇతర బిల్డింగ్ మెటీరియల్ రేట్లూ భారీగా పెరిగాయి. అలాగే రెరా, వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వంటి నిబంధనలూ ఇండ్ల ధరలను మరింతగా పెంచుతున్నాయి. డీవియేషన్లకు ఆస్కారం ఉండకపోవడంతో ఆ భారాన్ని కొనుగోలుదార్లే భరించాల్సి వస్తోంది. అందుకే మార్జిన్ల విషయంలో బిల్డర్లు కూడా వెనక్కి తగ్గడం లేదు. మార్జిన్స్ తక్కువగా ఉన్నా.. వాల్యూమ్స్ ఎక్కువగా ఉన్నాయనే ఉద్దేశంతోనే వ్యాపారాలను చేస్తున్నామనేది వాళ్ల వాదన. అందుకే ఇక్కడే కాదు.. దేశవ్యాప్తంగా రేట్లు పెరిగే ఆస్కారమే ఎక్కువగా ఉన్నది.

**నాగేంద్రసాయి కుందవరంకుదిరితే కొనండి..**

వడ్డీరేట్లు తగ్గినప్పుడు కొందాం.. ఇండ్లు, ఫ్లాట్ల ధరలు పడిపోయినప్పుడు ఆలోచిద్దాం.. అనుకుంటూపోతే ఇక మన సొంతింటి కల కలగానే మిగిలిపోయే ప్రమాదం ఉందనేది నిపుణుల మాట. ఎందుకంటే నిర్మాణ వ్యయాలు పెరిగిపోయిన తరుణంలో ఆగినకొద్దీ ఎప్పటికైనా అధిక ధర పెట్టే కొనాల్సి ఉంటుంది. ఈ ఏడాది రూ.50 లక్షలకు కొనే ఫ్లాట్‌ను.. వచ్చే ఏడాది రూ.55-58 లక్షలు పెట్టి కొనాల్సి ఉంటుందని లెక్కలు చెప్తున్నాయి.

# సుకన్య స్కీంపై వడ్డీ పెంపు.. మూడేండ్ల డిపాజిట్లపై కూడా..

### మూడేండ్ల డిపాజిట్లపై 20 బేసిస్ పాయింట్ల వరకు సవరింపు



**న్యూఢిల్లీ,**

చిన్న మొత్తాలపై కేంద్ర ప్రభుత్వం శుభవార్తను అందించింది. సుకన్య సమృద్ధి స్కీంపై వడ్డీరేటును 20 బేసిస్ పాయింట్లు పెంచిన కేంద్ర సర్కార్..మూడేండ్ల కాలపరిమితి కలిగిన టర్మ్ డిపాజిట్ స్కీంపై వడ్డీని 10 బేసిస్ పాయింట్లు సవరించింది. ఈ పెరిగిన వడ్డీరేట్లు జనవరి-మార్చి త్రైమాసికానికి వర్తించనున్నాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన సర్క్యూలర్‌లో పేర్కొంది. దీంతో సుకన్య సమృద్ధి స్కీంపై వడ్డీరేటు 8 శాతం నుంచి 8.2 శాతానికి చేరుకున్నది. అలాగే మూడేండ్ల టర్మ్ డిపాజిట్లపై వడ్డీరేటు కూడా 7 శాతం నుంచి 7.10 శాతానికి చేరింది.

**మిగతా యథాతథం..**

ప్రతి మూడు నెలలకొకసారి చిన్న మొత్తాలపై వడ్డీరేటును సవరిస్తున్న కేంద్రం..ఈసారి మాత్రం రెండు పథకాలపై వడ్డీరేట్లను సవరించింది. మిగతా స్కీంలపై వడ్డీని యథాతథంగా ఉంచుతూ నిర్ణయం తీసుకున్నది. దీంతో ప్రజాదరణ పొందిన పీపీఎఫ్, పొదుపు డిపాజిట్లపై వడ్డీరేట్లు యథాతథంగా ఉన్నాయి. పీపీఎఫ్ రేటు 7.1 శాతంగాను, పొదుపు డిపాజిట్లపై వడ్డీరేటు 4 శాతం వద్ద స్థిరంగా ఉన్నది. డిసెంబర్ త్రైమాసికంలోనూ ఇదే రేట్లు కొనసాగాయి. అలాగే 115 నెలల్లో మెచ్యూర్ అయ్యే కిసాన్ వికాస్ పత్రాలపై 7.5 శాతం వడ్డీరేటును, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్‌పై 7.7 శాతం వడ్డీని ఆఫర్ చేస్తున్నది. మంత్లీ ఇన్‌కం స్కీంపై 7.4 శాతం వడ్డీ ఇస్తున్నది.


డిపాజిట్లపై రేట్లను పెంచిన బీవోబీ

బ్యాంకింగ్ దిగ్గజం ఎస్బీఐ బాటలోనే బీవోబీ కూడా డిపాజిట్లపై వడ్డీని 125 బేసిస్ పాయింట్ల వరకు సవరించింది. రూ.2 కోట్ల లోపు టర్మ్ డిపాజిట్లపై వడ్డీరేట్లను 10 బేసిస్ పాయింట్ల నుంచి 125 బేసిస్ పాయింట్ల వరకు పెంచుతున్నట్లు బీవోబీ ఒక ప్రకటనలో వెల్లడించింది. 7 రోజుల నుంచి 14 రోజుల లోపు కాలపరిమితి కలిగిన టర్మ్ డిపాజిట్లపై వడ్డీరేటును 125 బేసిస్ పాయింట్లు పెంచడంతో వడ్డీరేటు 3 శాతం నుంచి 4.25 శాతానికి చేరుకున్నది. అలాగే 15 రోజుల నుంచి 45 రోజుల్లోపు కాలపరిమితి కలిగిన డిపాజిట్లపై వడ్డీరేటు 100 బేసిస్ పాయింట్లు సవరించడంతో రేటు 4.50 శాతానికి చేరింది. స్వల్పకాలిక డిపాజిట్లు ముఖ్యంగా ఏడాది లోపు కాలపరిమితి కలిగిన డిపాజిట్లపై వడ్డీరేట్లను సవరించినట్లు బ్యాంక్ వర్గాలు వెల్లడించాయి.

# బెంగాల్ కోల్డ్ రోలర్స్ డైరెక్టర్ అరెస్టు

**హైదరాబాద్,**

ప్రభుత్వానికి చెల్లించాల్సిన జీఎస్టీ చెల్లించకుండా, రూ.5 కోట్ల మేర మోసం చేసిన బెంగాల్ కోల్డ్ రోలర్స్ కంపెనీ డైరెక్టర్లలో ఒకరిని అరెస్ట్ చేసినట్టు రాష్ట్ర కమర్షియల్ ట్యాక్స్ విభాగం తెలిపింది. సరైన పత్రాలు లేకుండానే ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పొందిందనే ఆరోపణలపై అధికారులు కేసు నమోదు చేశారు. ఈ నెల 26వ తేదీన తిమ్మాపూర్‌లోని కంపెనీలో, సంస్థ డైరెక్టర్ల ఇండ్లలో సోదాలు చేయగా నకిలీ స్లిప్పులు, అకౌంట్ పుస్తకాలు బయటపడ్డాయని అధికారులు తెలిపారు. వాటిని పరిశీలించగా ప్రాథమికంగా రూ.5 కోట్ల మేర మోసం చేశారని తేలిందని, ఇది మరింత ఎక్కువగా ఉండొొచ్చన్నారు. ఈ మేరకు కంపెనీ డైరెక్టర్ సౌరబ్ అగర్వాల్‌ను అరెస్ట్ చేసి నాంపల్లి కోర్టులో హాజరు పరుచగా 13 రోజుల కస్టడీ విధించినట్టు చెప్పారు. కంపెనీ ఎండీ రామౌథర్ అగర్వాల్ పరారీలో ఉన్నట్టు చెప్పారు.



## 2023లో రికార్డులతో హెూరెత్తించిన స్టాక్ మార్కెట్లు..

**ఆల్‌టైమ్ హైకి మదుపరుల సంపద**

**పైసా వసూల్.. ఈ ఏడాది బుల్ రన్ భళా**

**11,400 పాయింట్లు ఎగిసిన సెన్సెక్స్**

**రూ.81.90 లక్షల కోట్లు ఎగబాకిన మార్కెట్ విలువ**

**దేశీయ స్టాక్ మార్కెట్లను 2023 హుషారెత్తించింది.**

**మదుపరులు పెట్టుబడులతో శివమెత్తడంతో సూచీలు సరికొత్త స్థాయిలను అధిరోహించాయి.**

**బీఎస్ఈ మార్కెట్ విలువ సైతం మునుపెన్నడూ లేనివిధంగా రూ.364 లక్షల కోట్లను దాటేసింది. కార్పొరేట్ ఆర్థిక ఫలితాలు, జీడీపీ వృద్ధి ర్యాలీకి దోహదం చేశాయి.**

**ముంబై,**

భారతీయ స్టాక్ మార్కెట్ల చరిత్రలో 2023 ప్రత్యేకంగా నిలిచిపోయింది. ఆల్‌టైమ్ హై రికార్డులతో సూచీలు అదరగొట్టాయి. మదుపరులు పెట్టుబడులకు పెద్దపీట వేయగా, ఆయా షేర్లు కాసుల వర్షం కురిపించాయి. ఈ ఏడాది బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ ఏకంగా 11,399.52 పాయింట్లు (18.73 శాతం) ఎగిసింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ సైతం 3,626.10 పాయింట్లు (20 శాతం) పుంజుకున్నది. ఈ నేపథ్యంలోనే బీఎస్ఈలో నమోదైన సంస్థల మార్కెట్ విలువ ప్రస్తుతం రూ.3,64,28,846.25 కోట్ల వద్ద ఉన్నది. గత ఏడాది ముగింపుతో పోల్చితే రూ.81,90,598.32 కోట్లు పెరిగినట్టు తేలింది. దేశ స్థూల ఆర్థిక మూలాలు బలంగా ఉండటం, జీడీపీ గణాంకాలు ఆకర్షణీయంగా నమోదు కావడం, రాజకీయ సుస్థిరత కలిసొచ్చాయని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. అలాగే వచ్చే ఏడాది నుంచి వడ్డీ రేట్ల కోతలకు అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ సంకేతాలివ్వడం కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను బలపర్చిందని అంటున్నారు.

**ఒడిదుడుకుల్లో పయనం..**

ఈ ఏడాది దేశీయ స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడిదుడుకులకే లోనయ్యాయి. మదుపరులు అమ్మకాలు-కొనుగోళ్ల మధ్య ఊగిసలాడారు. చివరకు పెట్టుబడులకే ప్రాధాన్యతనివ్వడంతో సూచీలు సరికొత్త శిఖరాలను అధిరోహించగలిగాయి. ఇక ద్రవ్యోల్బణం, అమెరికా బాండ్ ఈల్డ్స్, చైనా రియల్ ఎస్టేట్ సంక్షోభం, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయెల్-గాజా దాడులుసహా ఇతరత్రా రాజకీయ భౌగోళిక ఆందోళనలు, విదేశీ మదుపరుల పెట్టుబడులు-ఉపసంహరణలు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ద్రవ్య విధానాలు, రూపాయి మారకం విలువ.. దేశీయ స్టాక్ మార్కెట్ కదలికల్ని ఈ ఏడాదంతా ఎక్కువగా ప్రభావితం చేశాయి.

**జోరుగా ఐపీవోలు**

ఈ ఏడాది స్టాక్ మార్కెట్లలోకి ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్లు (ఐపీవో) జోరుగా వచ్చాయి. దీంతో 2023లో వచ్చిన ఐపీవోలు మొత్తం 57గా నమోదయ్యాయి. 2021 (63 ఐపీవోలు) తర్వాత గడిచిన దశాబ్ద కాలంలో ఈ స్థాయిలో ఐపీవోలు రావడం ఇదే తొలిసారి. ఒక్క డిసెంబర్‌లోనే 12 ఐపీవోలు రావడం గమనార్హం. ఇక ఈ ఏడాది ఐపీవోల్లో ఆయా సంస్థలు దాదాపు రూ.49,000 కోట్ల నిధులను సమీకరించాయి. వీటిలో టాటా టెక్నాలజీస్, ఐడియాఫోర్జ్ వంటి ప్రముఖ సంస్థలూ ఉన్నాయి. కాగా, వచ్చే ఏడాదీ భారీ ఎత్తునే ఐపీవోలు ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. 2024లో 60కిపైగానే ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్లు రావచ్చన్న అంచనాలున్నాయి.

**నష్టాలతో వీడ్కోలు**

దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ ఏడాదికి నష్టాలతో వీడ్కోలు పలికాయి. 2023లో ట్రేడింగ్‌కు చివరి రోజైన శుక్రవారం సెన్సెక్స్ 170.12 పాయింట్లు లేదా 0.23 శాతం పడిపోయి 72,240.26 వద్ద స్థిరపడింది. ఒకానొక దశలో 327.74 పాయింట్లు నష్టపోయినా.. తిరిగి కోలుకున్నది. నిఫ్టీ సైతం 47.30 పాయింట్లు లేదా 0.22 శాతం క్షీణించి 21,731.40 వద్ద నిలిచింది. ఇంట్రా-డేలో 101.8 పాయింట్లు పతనమైనా.. ఆ తర్వాత తేరుకున్నది. నిజానికి ఉదయం ఆరంభం నుంచీ సూచీలు నీరసంగానే ట్రేడ్ అయ్యాయి.

# తెలంగాణ నాటక రాజ్యానికి మంత్రి



ఉద్యమంతో పోరాటం సలిపి రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు స్వతహాగా కవి, సాహిత్యవేత్త, సాహితీకాముకుడు. దాంతో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత తెలంగాణ సాహిత్యం, కవిత్వం, కళలు వెలుగులోకి రావడం మొదలైంది. ఉమ్మడి పాలనలో నిర్లక్ష్యానికి గురైన తెలంగాణ చరిత్ర, సంస్కృతి, కళారూపాలు.. గత పదేండ్ల కేసీఆర్ పాలనలో అస్తిత్వాన్ని చాటుకున్న సంగతి అందరికీ విదితమే. ఎందరో కవులు, రంగస్థల నటులు, సాహితీవేత్తలు, ఉద్యమకారులు నడియాడిన నేల తెలంగాణ. తెలంగాణ మట్టిలో మరుగునపడ్డ మాణిక్యాలను వెలికి తీసి ప్రజల ముందుంచి వారి ప్రాభవాన్ని తిరిగి నెలకొల్పాలనే చిన్న ప్రయత్నం ఈ వ్యాస పరంపర. తెలుగు నాటకానికి నూతన ఒరవడి కల్పించాలన్న కలతో ఖండాంతరాలకు వెళ్లి ప్రపంచ నాటకాన్ని వీక్షించి తన కలను సాకారం చేసుకున్న మహనీయుడు మంత్రి శ్రీనివాసరావు.

ఆధునిక యుగంలోకి తెలుగు నాటక రంగ ప్రవేశానికి ఆయన చేసిన కృషి ఎనలేనిది. 1950వ దశకంలోనే తెలంగాణ నాటక రంగ వైభవానికి పాటుపడ్డ తెలంగాణ బిడ్డ, ఆధునిక తెలుగు నాటక రంగ మకుటం, తెలుగు నాటక రంగ చరిత్ర గుర్తుంచుకోదగ్గ నటుడు, ప్రయోక్త, ఆచార్యులు మంత్రి శ్రీనివాసరావు. హైదరాబాద్ సమీపంలోని కందుకూరు మండలం బచ్చుపల్లి గ్రామంలోని తెలంగాణ దేశ్‌ముఖ్‌ల కుటుంబంలో 1928 జనవరి 1న మంత్రి శ్రీనివాసరావు జన్మించారు. తండ్రి రామచంద్రరావు, తల్లి రాజ్యలక్ష్మి. ముఫీద్ %--% ఉల్ %--% ఆలం హైస్కూల్‌లో ఆయన ప్రాథమిక విద్యనభ్యసించారు. తర్వాత నిజాం కళాశాలలో ఇంటర్, డిగ్రీ, మాస్టర్ డిగ్రీలను పూర్తి చేశారు. అక్కడే ఆయన ఆంగ్ల, ఉర్దూ నాటకాల్లో నటనలో ఓనమాలు దిద్దారు. నాటి నిజాం పాలనలో తెలుగు భాషకు అంతగా ప్రాధాన్యం ఉండేది కాదు. 1946-47లో తొలిసారి 'ఆంధ్రాభ్యుదయ నాటకోత్సవాలు' పేరిట జరిగిన తెలుగు నాటక ప్రదర్శనల్లో చెకోవ్ 'ప్రపోజల్' నాటకంతో రంగస్థలం మీద ఆయన అడుగుపెట్టారు. నిజాం కళాశాలలోనే ప్రముఖ సాహితీవేత్త, జర్నలిస్టు అబ్బూరి వరద రాజేశ్వరరావుతో పరిచయం కావడంతో శ్రీనివాసరావు దృష్టి ఆధునిక తెలుగు నాటకం వైపు సాగింది. సరోజినీ నాయుడు కుమారుడు జయసూర్య పరిచయం.. శ్రీనివాసరావును ప్రపంచ నాటక రంగ అధ్యయనానికి పురికొల్పింది. ఆ దిశగా శ్రీనివాసరావు పురోగమించేందుకు అనేక ప్రపంచ నాటక గ్రంథాలను జయసూర్య ఆయనకు అందించి సాయపడ్డారు. 1952లో ఇండియన్ నేషనల్ థియేటర్ (ఐఎన్‌టీ)ను శ్రీనివాసరావు స్థాపించారు. 1954 నుంచి నిజాం కళాశాలలో తెలుగు నాటకోత్సవాలను నిర్వహించడం ప్రారంభించారు. ఇందులో బెల్లంకొండ రామదాసు 'మాష్టార్జీ' నాటకాన్ని శ్రీనివాసరావు ప్రదర్శించారు. ఆ తర్వాత శ్రీశ్రీరచించిన 'విదూషకుడి ఆత్మహత్య' అనే రేడియో నాటకాన్ని శ్రీనివాసరావు, ఎ.ఆర్. కృష్ణ రంగస్థలానికి అనువుగా నాటకీకరణ చేసి ప్రదర్శించారు. 1950- 60ల మధ్యకాలంలో శ్రీనివాసరావు అనేక రేడియో నాటకాలను తెలంగాణ మాండలికంలో అందించారు. 1956లో రష్యన్ నాటక రచయిత గొగొల్ రచన 'ఇన్‌స్పెక్టర్ జనరల్'ను స్వీయ దర్శకత్వంలో శ్రీనివాసరావు ప్రదర్శించారు. 1957లో కుందుర్తి ఆంజనేయులు రాసిన 'ఆశ' నాటకాన్ని అనిబద్ధ శైలిలో మంత్రి శ్రీనివాసరావు ప్రయోక్తగా ప్రయోగాత్మకంగా ప్రదర్శించగా, ఇందులో ప్రొఫెసర్ రమామెల్కోటే ప్రధాన పాత్రలో నటించారు. రాష్ట్ర సమాచార శాఖలో పని చేస్తున్న ఆయన 1961లో ఏడాది సెలవు పెట్టి మరీ బొంబాయిలో బ్రిటిష్ రంగస్థల నిపుణులు 'హెర్బట్ మార్షల్' వద్ద నట శిక్షణలో ప్రత్యేక కోర్సును పూర్తి చేశారు. ఆ తర్వాత 1963లో నటనలో ప్రత్యేక శిక్షణ కోసం లండన్‌లోని 'బ్రిటిష్ డ్రామా లీగ్'కు వెళ్లారు. ఇండియా నుంచి నలుగురిని మాత్రమే ఎంపిక చేసే ఈ కోర్సుకు అనేక వడపోతల తర్వాత మంత్రి ఎంపికయ్యారు. అక్కడ ఏడాదిపాటు శిక్షణ పొందిన ఆయన 'యాక్టింగ్ డిప్లొమా'ను సాధించారు. ఈ విద్యార్హతే 1966లో ఆయనను ఆంధ్రా యూనివర్సిటీ థియేటర్ ఆర్ట్ డిపార్ట్‌మెంట్‌కు తొలి శాఖాధిపతిని చేసింది. విశ్వవిద్యాలయం వేదికగా కూడా మంత్రి ఎన్నో ప్రయోగాలు చేశారు. ఎందరికో స్ఫూర్తినిచ్చారు. శాఖాధిపతిగా మంత్రి పని చేసిన కాలం ఒక స్వర్ణయుగమని ప్రఖ్యాత నటుడు మిశ్రా కొనియాడారంటేనే ఆయన చేసిన కృషిని అర్థం చేసుకోవచ్చు. సాక్షి రంగారావు, వంకాయల సత్యనారాయణ, అత్తిలి కృష్ణారావు, ఎస్కే మిశ్రా, కృష్ణ చైతన్య, శరత్ బాబు వంటి వారు ఆయన శిష్యులే. హిపోక్రసీ లేని, లౌక్యం తెలియని ముక్కుసూటి మనిషి మంత్రి శ్రీనివాసరావు. తెలంగాణ నాటక వికాసానికి బాటలు పరిచిన మార్గదర్శి కూడా ఆయనే. 1964లో అప్పటి రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆహ్వానం మేరకు 'మృచ్ఛకటికం' నాటకాన్ని రాష్ట్రపతి భవన్‌లో ప్రదర్శించి ప్రశంసలు అందుకున్నారు. నాటకరంగ అభివృద్ధికి మంత్రి శ్రీనివాసరావు చేసిన కృషిని గుర్తించిన ఆనాటి ప్రభుత్వం 1957లో ఏర్పాటైన ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ సభ్యుడిగా నియమించి ఆయన్ను గౌరవించింది. రంగస్థల శాఖ విద్యార్థులు ప్రదర్శించబోయే నాటక ఏర్పాట్లలో ఉండగానే తీవ్ర అస్వస్థతకు గురైన ఆయన 1974 అక్టోబర్ 9న విశాఖలో 46 ఏండ్లకే మరణించారు. ఆయన మరికొంత కాలం జీవించి ఉంటే ఎందరో నటులు, దర్శకులను ప్రభావితం చేసి, నాటకాన్ని ఆధునికత వైపు పరుగులు పెట్టించేవారు. మంత్రి శ్రీనివాసరావు మరణం తెలుగు నాటకానికే కాదు.. తెలంగాణ నాటకానికీ తీరని లోటును మిగిల్చింది. మంత్రి నాటక రంగ ప్రస్థానాన్ని ఈ తరం గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉన్నది.

# ఉపాధి రహిత అభివృద్ధి దేశానికి ముప్పు



**బ్రిటన్ ఆర్థిక వ్యవస్థను దాటి భారత్ ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా గతేడాది ఆవిర్భవించింది. 2030 నాటికి ఐదు ట్రిలియన్ డాలర్లఆర్థిక వ్యవస్థగా రూపొంది, ప్రపంచంలోనే అతిపెద్ద మూడో ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవిస్తుందని పాలకులు ప్రగల్భాలు పలుకుతున్న ప్రస్తుత తరుణంలో అసలు వాస్తవాలపై చర్చించాల్సిన అవసరం ఉన్నది. గత కొన్ని నెలలుగా జీఎస్టీ వసూళ్లు రూ.1.5 లక్షల కోట్ల వరకు నమోదవుతున్నా, సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు రోజురోజుకూ పైపైకి దూసుకుపోతున్నా, ప్రపంచంలోనే అత్యధిక కుబేరులు ఉన్న దేశంగా భారత్ ఎదుగుతున్నా, జీ-20 సమావేశాలు అట్టహాసంగా నిర్వహించినా, భవిష్యత్తులో ఒలింపిక్స్ నిర్వహిస్తాం అని ప్రకటించినా.. 'మేడిపండు చూడ మేలిమై ఉండు' అన్న చందంగా మన దేశ ఆర్థిక వ్యవస్థ ఉన్నదని అనడంలో అతిశయోక్తి లేదు. భారత్ అభివృద్ధిలో దూసుకెళ్తున్నదని మన పాలకులతో పాటు ప్రపంచ దేశాలు భావిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా కనిపిస్తున్నాయి. నేటికీ మన దేశంలో సుమారు 28 కోట్ల జనాభా అర్ధాకలితో, 21 కోట్ల మంది అనారోగ్యాలతో, కోట్ల మంది నిరుద్యోగంతో, పోషకాహార లోపంతో సతమతమవుతున్నారు. దేశంలోని 18.7 శాతం జనాభా పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. అందులోనూ 15-24 ఏండ్ల మధ్య వయసున్నవారిలో 58.1 శాతం మందిలో పోషకాహార లోపం ఉండటం దేనికి సంకేతం? కుల, మత, ప్రాంతీయ అసమానతలతో, లింగ వివక్షతో కొన్ని కోట్ల మంది దుర్భర జీవితాలను కొనసాగిస్తుండటం అభివృద్ధి అవుతుందా? మహిళలపై అణచివేతలు, వేధింపులు, అఘాయిత్యాలు, అక్రమ రవాణా, మత్తు పదార్థాలు, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా పాలన సాగిస్తున్న పాలకుల మధ్య అంకెలు, ర్యాంకుల అభివృద్ధి చూసి భారత్ మురిసిపోవడం ముమ్మాటికీ మన దేశానికి ముప్పే.**

నేటికీ మన దేశంలో అందరికీ నాణ్యమైన విద్య, ఆరోగ్యం, తాగునీరు అందక అలమటిస్తున్న అభాగ్యులు ఎందరో ఉన్నారు. పేదరికం పెనుశాపంలా దశాబ్దాలుగా వెంటాడుతూనే ఉన్నది. అయినప్పటికీ కుబేరుల సంఖ్య పెరుగుతూ, కొద్దిమంది చేతుల్లో దేశ సంపద కేంద్రీకృతమై ఉన్నదనేది జగమెరిగిన సత్యం. ఒక పక్క సంపద పెరుగుతున్నా, అసమానతల వల్ల పేదరికం నానాటికీ పెరుగుతున్నదనే విషయాన్ని పాలకులు గుర్తెరగాలి. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం.. భారత్‌లో క్షయ వ్యాధి మళ్లీ విజృంభించడానికి ప్రధాన కారణం దారిద్ర్యం, పోషకాహార లోపమే. 2020-2022 మధ్యకాలంలో 38 లక్షల మంది ఉపాధి కోసం విదేశాలకు వెళ్లిపోవడాన్ని బట్టి చూస్తే.. దేశంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఎంత దుర్భరంగా ఉన్నాయో అర్థం అవుతున్నది. పన్నులు, ఇతర మార్గాల్లో వచ్చే ఆదాయం మొత్తాన్ని ఉచిత పథకాలకు ఖర్చు చేస్తూ, తిరిగి అధికారంలోకి రావడానికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరితపిస్తున్నాయి తప్ప, యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే ప్రయత్నం చేయకపోవడం దురదృష్టకరం. ఇప్పటికే ప్రపంచ దేశాల్లో 3.7 కోట్ల మంది భారతీయులు విదేశీయులుగా మారిపోయారు. 1970-90 మధ్యకాలంలో మేధో వలసలు ఎక్కువగా జరగగా.. నేడు దీనికి తోడు, వ్యాపార వలసలు కూడా జోరందుకున్నాయి. పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోకపోవడమే దీనికి కారణం. మౌలిక సదుపాయాల కల్పనలో మన ప్రభుత్వాలు విఫలం అయ్యాయనే చెప్పాలి. తరచూ మతపరమైన ఉద్రిక్తతలు, సామాజిక సమస్యలు, రాజకీయ విధానాల కారణంగా పారిశ్రామికవేత్తలు మన దేశంలో పెట్టుబడులు పెట్టేందుకు వెనుకంజ వేస్తున్నారు. ఇక్కడ పరిశ్రమలు స్థాపించకుండా విదేశాల బాట పడుతున్నారు. 2022లో 7,000 మంది కోటీశ్వరులు విదేశీ పౌరసత్వం తీసుకోవడమే దీనికి నిదర్శనం. 2013-22 మధ్యకాలంలో 48,500 మంది కోటీశ్వరులు విదేశీ పౌరులుగా మారిపోయారు. చదువుల్లో నాణ్యత లేకపోవడం, నైపుణ్యాల లేమితో సతమతమవుతున్న యువతలో ఎక్కువ మంది అసంఘటిత రంగ కార్మికులుగా విదేశీ బాట పడుతున్నారు. శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం ఉన్న 5-10 శాతం మాత్రమే సాఫ్ట్‌వేర్ తదితర రంగాల్లో ఉపాధి నిమిత్తం విదేశాలకు వెళ్తున్నారు. మిగిలిన 90 శాతం మంది డ్రైవర్లుగా, పని మనుషులుగా, వంట మనుషులుగా, భవన నిర్మాణ కార్మికులుగా వలసపోతున్నారు. గల్ఫ్, తైవాన్, ఇజ్రాయెల్, కువైట్ వంటి దేశాల్లో చిన్నచిన్న పనులు చేసుకునే భారతీయులు లక్షల్లో ఉంటారు. ఈ విధంగా సంపన్నులు, వృత్తి నిపుణులు, మేధావులు విదేశాలకు వలసపోతే భవిష్యత్తులో భారత్ పరిస్థితి ఏమిటనేది పాలకులు ఒక్కసారి ఆలోచించుకోవాలి. అధికారం కోసం పాకులాడే పార్టీలు, ప్రభుత్వాలు ఇకనైనా వాస్తవ అభివృద్ధి దిశగా అడుగులు వేయాలి. వలసల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి. ఏటా 25 లక్షల మంది విద్యార్థులు ఉన్నత విద్య కోసం అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, కెనడా వంటి దేశాలకు వెళ్లి అక్కడే స్థిరపడుతున్నారు. వీరిలో మన తెలుగు రాష్ట్రాల విద్యార్థులు అధికంగా ఉంటున్నారు. స్వదేశంలో సరైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకపోవడంతో మెరుగైన జీవనం కోసం వారంతా విదేశాల్లో స్థిరపడేందుకు మొగ్గు చూపుతున్నారు. మనదేశంలో కొత్త ఉద్యోగాలు లేకపోవడం, పెరిగే ధరలు, పన్నుల భారం, సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు ప్రజలను కుంగదీస్తున్నాయి. పిల్లల చదువులు ఖరీదుగా మారటం, వైద్య ఖర్చులు అధికంగా ఉండటం, ప్రశ్నించేవారిని అణగదొక్కాలని చూడటం, అరెస్టులు, రకరకాల వివక్షలు దేశాభివృద్ధికి సవాల్‌గా మారుతున్నాయి. ఇవే భవిష్యత్తులోనూ మన దేశం వెనుకబాటుతనానికి కారణం కానున్నాయి. ఏటా పది కోట్ల మంది యువత ఉపాధి మార్కెట్లోకి వస్తున్నా, వారికి సరిపడా అవకాశాలు దొరకడం లేదు. ప్రపంచంలోనే అత్యధిక యువత ఉన్న భారత్.. నిరాశ, నిస్పృహలకు నిలయంగా మారుతున్నది. 'ఏదో సాధించాం' అని పాలకులు జబ్బలు చరుచుకోవడం సరికాదు. భవిష్యత్తు పరిణామాలు ఇకనైనా అంచనా వేసి విధానాలను మార్చుకోవాలి. అంకెలు, సూచీల అభివృద్ధి చూసి ఉబలాటపడకుండా, వాస్తవ పరిస్థితిని అంచనా వేసి సరైన ప్రణాళికతో ఉత్పత్తి రంగాల బలోపేతానికి కృషి చేయాలి. ఉపాధి కల్పించాలి. ఉపాధి రహిత అభివృద్ధి కొంపముంచుతుందని గ్రహించాలి. వ్యక్తిగత కక్ష, రాజకీయ అసమానతలు మానుకోవాలి. యువత శక్తియుక్తులను సమగ్రంగా వినియోగించుకోవాలి. నాణ్యమైన విద్య, వైద్యం అందించాలి. నైపుణ్యాభివృద్ధికి సకల సౌకర్యాలు కల్పించాలి. బడ్జెట్‌లో నిధులు ఎక్కువగా కేటాయించి, వాటిని ఖర్చు చేయాలి. పరిశోధన, శాస్త్ర సాంకేతిక రంగాలకు అధిక ప్రాధాన్యమివ్వాలి. ప్రజల్లో భావోద్వేగాలు రెచ్చగొట్టే సున్నితమైన మతం, కులం, భాషా, ప్రాంతం వంటి అంశాల జోలికి పాలకులు వెళ్లకుండా, ప్రజలకు పారదర్శకంగా, జవాబుదారీతనంతో పాలన అందించాలి. బడా పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వ సొమ్మును ధారాదత్తం చేయకుండా, పేద, మధ్యతరగతి ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల కోసం వాటిని వెచ్చించాలి. వ్యవసాయ రంగానికి ప్రాధాన్యం ఇవ్వాలి. ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించాలి. అప్పుడు మాత్రమే భారత్ వాస్తవ అభివృద్ధి సాధిస్తుంది. అదే సమయంలో ఎన్నికల్లో ప్రజలు నిజాయితీగా ఓటు వేయాలి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే పార్టీలకు, పేద, శ్రామిక వర్గాల పక్షాన నిలిచే పార్టీలకు జై కొట్టాలి. యువత తమ ఓటుహక్కును సక్రమంగా వినియోగించుకోవాలి. ఎన్నికైన ప్రభుత్వాలు రాజ్యాం గ స్ఫూర్తితో పని చేయాలి. వివక్షకు తావు లేకుండా పారదర్శకంగా పాలించాలి. అప్పుడు మాత్రమే 'సర్వేజనా సుఖినోభవంతు' అనే ఆర్యోక్తి భారత ప్రజలకు నూటికి నూరుపాళ్లు సరిపోతుంది.

# ఆన్‌లైన్ కాలంలో లైన్లు!

**ప్రజాపాలన పేరుతో ఆరు గ్యారెంటీల అమలు కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. డిసెంబర్ 28 నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమం జనవరి 6 వరకు కొనసాగనున్నట్లు ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన విషయం విదితమే. ప్రతి రోజు ఉదయం సమయంలో ఒక గ్రామంలో, మధ్యాహ్నం సమయంలో మరో గ్రామంలో గ్రామసభలు జరుగుతున్నాయి. అక్కడే ఆరు గ్యారెంటీల అమలుకు సంబంధించి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. వాటిని పరిశీలించి అర్హులను ఎంపిక చేస్తామని పాలకులు ప్రకటించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నీళ్లు, నీడ ఉండేట్టు సౌకర్యాలు కల్పించిన ప్రభుత్వం, రద్దీ దృష్ట్యా ప్రజలను నియంత్రించడానికి పోలీసులను కూడా నియమించింది. అయితే అసలు విషయం ఏమంటే.. ప్రపంచమంతా ఆన్‌లైన్ మయం అయిన ఈ రోజుల్లోనూ.. ప్రజలను గంటల తరబడి లైన్లలో నిల్చోబెట్టి దరఖాస్తులను స్వీకరించాల్సిన అవసరం ఎందుకొస్తున్నదో ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన అవసరమున్నది.**

ఆధార్ అప్‌డేట్‌ను అనధికారికంగా తప్పనిసరి చేయడంతో ప్రజలు పడరానిపాట్లు పడుతున్నారు. ఒకరోజు టోకెన్ తీసుకోవడానికి, వారిచ్చిన తేదీ ప్రకారం వాటిని అప్‌డేట్ చేసుకోవడానికి మరో రోజు.. ఇలా రెండు రోజుల పాటు గంటల తరబడి లైన్లలో నిల్చుంటున్నారు. తెల్ల రేషన్‌కార్డులు ఉంటేనే గ్యారెంటీలు వర్తిస్తాయని స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి చెప్పడంతో దాని కోసం ప్రజలు బారులుతీరుతున్నారు. అక్కడ కూడా అదే సమస్య ఎదురవుతున్నది. తెల్లకార్డుల కోసం ప్రజలు రోజుల తరబడి పనులన్నీ విడిచిపెట్టి తిరుగుతున్నారు. అయితే తెల్లకార్డు ఉంటేనే గ్యారెంటీలు అని చెప్పిన ప్రభుత్వం.. వాటి దరఖాస్తులను స్వీకరించకపోవడం గమనార్హం. ఈ విషయం తెలియక అనేకమంది మీసేవల చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. ఆరు గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ విషయంలోనూ ఇదే జరుగుతున్నది. అర్హుల ఎంపిక పేరుతో ప్రభుత్వం గ్రామసభలు నిర్వహిస్తుండటంతో గంటల తరబడి లైన్లలో నిల్చుని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అర్హుల ఎంపికలో ఎలాంటి పక్షపాతం ఉండదని ఓ వైపు ప్రభుత్వ పెద్దలు చెబుతున్నా.. కాంగ్రెస్ మార్క్ కనిపించేందుకే 'ప్రజాపాలన' నిర్ణయం తీసుకున్నట్టు అర్థమవుతున్నది. అర్హులను ఎంపిక చేసేటప్పుడు గ్రామ, మండల, జిల్లా పార్టీ నాయకులు అక్కడే ఉండేలా గాంధీభవన్ నుంచి ఆదేశాలు వెళ్లినట్టు తెలుస్తున్నది. అందుకు తగ్గట్టుగానే స్థానిక నేతలు అంతా తామై గ్రామ సభలను నడిపిస్తున్నారు. ఈ కార్యక్రమంతో ప్రజల్లోకి నేరుగా వెళ్లవచ్చని, పార్టీకి కూడా మైలేజ్ వస్తుందని ప్రభుత్వ పెద్దలు భావించినా.. ఇక్కడే అసలు సమస్య ఎదురవుతున్నది. ప్రొటోకాల్ ప్రకారం ప్రతిపక్ష పార్టీకి చెందిన సర్పంచ్, కౌన్సిలర్, కార్పొరేటర్లను ఆహ్వానిస్తున్నా.. పార్టీ మార్క్ ఉండేందుకు వారి సూచనలను పరిగణనలోకి తీసుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ కార్యక్రమం పేరిట కాంగ్రెస్ ద్వితీయ శ్రేణి నాయకులు అధికారులపై పెత్తనం చెలాయిస్తున్నట్టు ప్రజల నుంచి ఆరోపణలు వస్తుండటం గమనార్హం. తద్వారా అర్హుల ఎంపికలో అక్రమాలు చోటుచేసుకునే అవకాశం లేకపోలేదు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజారిటీ ఇచ్చారు. 64 స్థానాల్లో ఆ పార్టీ ఎమ్మెల్యేలను గెలిపించారు. కానీ, అదే సమయంలో 39 స్థానాల్లో బీఆర్ఎస్, 8 స్థానాల్లో బీజేపీ, 7 స్థానాల్లో ఎంఐఎం గెలుపొందాయి. దీంతో సభలో ప్రతిపక్షం కూడా బలంగానే ఉన్నది. ఇలాంటి సమయంలో పార్టీకి మైలేజీ తీసుకురావడానికి ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు ప్రజా పాలన సభల్లో ప్రాధాన్యత ఇవ్వకుండా కుట్ర జరుగుతున్నదనే ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ప్రొటోకాల్ పాటించడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. హస్తం ఎమ్మెల్యేలు లేని చోట, ఓటమి పాలైన ఆ పార్టీ అభ్యర్థులకు, నేతలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. దీంతో ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు కాకుండా కాంగ్రెస్ నేతలకు పెత్తనం ఇచ్చినట్టయింది. తద్వారా ప్రజా తీర్పును ప్రభుత్వమే ధిక్కరించినట్టు అయ్యింది. ప్రభుత్వ ఉద్దేశం మంచిదైతే పార్టీలతో సంబంధం లేకుండా, పక్షపాతం చూపకుండా అర్హులను ఎంపిక చేయాలి. ప్రతిపక్ష ఎమ్మెల్యేలనే నెపంతో ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధుల సూచనలను పట్టించుకోకపోవడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు.

# వణికిస్తున్న రేబిస్ ముప్పు!



దేశవ్యాప్తంగా శునకాల దాడులు ఎక్కువవుతున్నాయి. కుక్కకాటుకు గురై అనేకమంది గాయాల పాలవుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం.. దేశంలో ఏటా కుక్కకాటు వల్ల 20 వేల మంది మృత్యువాతపడుతున్నారు. అంటే రోజుకు సగటున 55 మంది మరణిస్తున్నట్టు లెక్క. ప్రపంచవ్యాప్తంగా నమోదవుతున్న శునకాల దాడుల్లో 36 శాతం భారత్‌లోనే కావడం ఆందోళనకరం.ఇరవై ఏండ్ల కిందట కుక్క కరిస్తే బొడ్డు చుట్టూ ఇంజెక్షన్లు చేసేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. కుక్కకాటు వల్ల రేబిస్ వ్యాధి వస్తుందనేది మనందరికీ తెలిసిందే. కానీ, అన్ని శునకాల వల్ల రేబిస్ సోకుతుందనేది అపోహ మాత్రమే. రేబిస్ ఒక ప్రాణాంతక వ్యాధి. శునకాలే కాకుండా పిల్లి, కోతి, ముంగిస, ఎలుక తదితర జీవులు కరిచినా రేబిస్ వ్యాధి సోకుతుంది. ఇది తెలియని చాలామంది కుక్కకాటుకు గురైనా, పిల్లి కరిచినా ఏం కాదులే అని మిన్నకుండిపోతున్నారు. నిర్లక్ష్యం వహిస్తూ చికిత్స చేయించుకోవడానికి వెనుకంజ వేస్తున్నారు. దీంతో రేబిస్ సోకి మృత్యువాతపడుతున్నారు.

కుక్క, పిల్లి, ముంగిస, కోతి తదితర జంతువుల లాలాజలంలో రేబిస్ లిస్సా వైరస్ ఉంటుంది. అయితే రేబిస్ కలిగి ఉన్న, కలిగి లేని వాటిని గుర్తించడం కష్టం. కాబట్టి ఏ జంతువు కరిచినా వెంటనే యాంటీ రేబిస్ వ్యాక్సిన్ వేయించుకోవాలని వైద్యులు సూచిస్తుంటారు. రేబిస్ వైరస్ జంతువుల్లో చేరకుండా ఉండేందుకు ముందుగానే వాటికి వ్యాక్సిన్ వేయిస్తే ఎలాంటి ప్రమాదం ఉండదు. ముందస్తుగా శునకాలకు వ్యాక్సిన్లు వేయించడం వల్ల అమెరికా తదితర దేశాల్లో రేబిస్ మరణాలు చాలా తక్కువ. మన దేశంలోనూ పెంపుడు జంతువులకు వ్యాక్సిన్ వేయించడం మొదలైంది. దీంతో చాలా వరకు మరణాల సంఖ్య తగ్గుముఖం పట్టిందనే చెప్పాలి.శునకం లేదా మరేదైనా జంతువు కరిచిన వెంటనే వ్యాక్సిన్ వేయించుకోవడం మంచిది. రేబిస్ సోకి, వ్యాధి లక్షణాలు కనిపించే వరకు వేచి ఉండటం ప్రమాదకరం. ఆలస్యం చేస్తే మరణించే ఆస్కారం ఉంటుంది. పిచ్చి కుక్క కరిస్తే రేబిస్ కచ్చితంగా సోకుతుంది. అయితే పిచ్చి కుక్కకు నిర్వచనం ఇవ్వడం అంత తేలికకాదు. మనం రెచ్చగొట్టకపోయినా కరిచిందంటే అనుమానపడాల్సిందే. కరిచిన పది రోజుల్లోపు శునకం మరణిస్తే వ్యాక్సిన్ వేయించుకున్నా ఫలితం ఉండకపోవచ్చు.ఓ పరిశోధన ప్రకారం.. రేబిస్ వైరస్ ఉన్న శునకం కరిస్తే పది రోజుల నుంచి ఐదేండ్లలోపు ఎప్పుడైనా వ్యాధి బయటపడవచ్చు. శునకం కరిచిన నాటి నుంచి రేబిస్ సోకే వరకు ఉండే వ్యవధిని ఇంక్యూబేసిన్ పిరీయడ్‌గా పిలుస్తారు. మెదడుకు వైరస్ సోకితే ఆ వ్యక్తి హైడ్రోఫోబియాకి (రేబిస్)కి గురైనట్టే. ఈ స్థితికి చేరిన వ్యక్తికి మెడ భాగంలో కండరాలు వాచిపోతాయి. తీవ్రమైన నొప్పి కారణంగా ఉమ్మిని కూడా మింగలేరు. దీనివల్ల నీళ్లు తాగేందుకు కూడా జంకుతారు. కుక్కకాటుకు గురైన వారు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. స్వచ్ఛమైన నీటితో గాయాన్ని కడిగి పొడి వస్త్రాలతో తుడవాలి. గాయమైన చోట గాలి తగిలేలా చూసుకోవాలి. వ్యాక్సిన్ వేయించుకోవాలి.అడవులను విచక్షణారహితంగా నరకడం వల్ల చిరుతపులి, కోతులు తదితర జంతువులు జనావాసాల్లోకి వస్తున్నాయి. ఫలితంగా ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. మనుషులతో పాటు ఇతర జీవరాశులకు భూమిపై జీవించే హక్కు ఉంది. జీవవైవిధ్యం ఆవశ్యకతను గుర్తించి ఇతర జీవరాశులను రక్షించాల్సిన బాధ్యత మనపై ఉన్నది.

# ఎన్నాళ్లకీ వేటు?

మహిళా రెజ్లర్ల పోరాటం తాత్కాలికంగా విజయం సాధించింది. 11 నెలలుగా వారు చేస్తున్న 'మల్ల యుద్ధాన్ని' తట్టుకోలేక కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దిగివచ్చింది. ఇటీవల ఎన్నికైన రెజ్లింగ్ ఫెడరేషన్ నూతన పాలకమండలిపై కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ వేటువేయడం ఆహ్వానించదగిన పరిణామం. ఈ నిర్ణయంతో బీజేపీ ఎంపీ, డబ్ల్యూఎఫ్ఐ మాజీ అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్ షాక్‌కు గురయ్యాడు. దీంతో నూతన అధ్యక్షుడు సంజయ్‌సింగ్‌ను అడ్డుపెట్టుకొని మరోసారి రెజ్లింగ్ సమాఖ్యను ఏలాలని భావించిన ఆయన ఆశలు ఆవిరయ్యాయి. అసోసియేషన్ వ్యవహారాలకు దూరంగా ఉంటానని కూడా ఆయన ప్రకటించటం వెనుక బీజేపీ అధిష్ఠానం ఆదేశాలున్నట్టు స్పష్టమవుతున్నది. తాజాగా సస్పెన్షన్‌కు గురైన పాలకమండలి కూడా బ్రిజ్‌భూషణ్ కనుసన్నల్లో నడిచేదేననేది జగమెరిగిన సత్యం. వీరవిధేయుడైన సంజయ్‌సింగ్ ద్వారా మరోసారి రెజ్లింగ్‌ను శాసించాలని ఆయన అనుకున్నారు. సంజయ్‌సింగ్ అధ్యక్షుడిగా ఎన్నికైన రోజు ఢిల్లీలోని నివాసంలో తానే గెలిచినంతలా బ్రిజ్‌భూషణ్ సంబురాలు చేసుకోవడమే దీనికి నిదర్శనం.

దేశాన్ని కుదిపేసిన రెజ్లర్ల వ్యవహారంపై ఇన్నేండ్లు మౌనం వహించడమే బీజేపీ చేసిన పాపం. అంతేకాకుండా పరోక్షంగా బ్రిజ్‌భూషణ్‌కు మద్దతుగా నిలవడం విమర్శలకు తావిచ్చింది. కైసర్‌గంజ్, అయోధ్య, గోండా, బహరాయిచ్, బలరామ్‌పూర్, శ్రావస్తి జిల్లాల్లో బ్రిజ్ భూషణ్‌కు పట్టున్నది. తూర్పు ఉత్తరప్రదేశ్ రాజకీయాలను ఆయన శాసిస్తుండటమే కేంద్రం మౌనానికి కారణం. అయితే సంజయ్‌సింగ్ ఎన్నికకు నిరసనగా సాక్షి మాలిక్ కుస్తీలకు స్వస్తి చెప్పగా.. బజరంగ్ పునియా, బధిర ఒలింపిక్స్ రెజ్లింగ్ చాంపియన్ వీరేందర్ సింగ్ పద్మశ్రీ పురస్కారాన్ని వెనక్కి ఇచ్చేస్తామని ప్రకటించారు. దీంతో బీజేపీ మరింత ఇరకాటంలో పడింది. సార్వత్రిక ఎన్నికల వేళ ఈ అంశం మరోసారి తెరపైకి వస్తే తమకు ప్రతికూలంగా మారుతుందని బీజేపీ భావించి ఉండవచ్చు.వచ్చే ఏడాది జరుగనున్న హర్యానా ఎన్నికలపై రెజ్లర్ల ప్రభావం ఎక్కువ. జాట్ల ఓట్లు ఎక్కువగా ఉండే హర్యానాలో ప్రతి పల్లెలో మల్ల యోధులుంటారు. వారికి కుస్తీ అనేది ఒక సెంటిమెంట్. ఇన్ని రోజులు పెదవి విప్పని బీజేపీ ఇటు సార్వత్రిక, అటు హర్యానా అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యానే ఇప్పుడు చర్యలు చేపట్టిందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొత్తగా ఎన్నికైన సమాఖ్యపై వేటు.. అసోసియేషన్ వ్యవహారాల నుంచి బ్రిజ్‌భూషణ్ రిటైర్మెంట్ వంటి ప్రకటనలు ఇందుకు ఊతమిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సార్వత్రిక ఎన్నికలు ముగియగానే సస్పెన్షన్ ఎత్తివేస్తే పరిస్థితి ఏమిటన్న ప్రశ్న కూడా ఉత్పన్నమవుతున్నది. అదే కనుక జరిగితే రెజ్లర్ల పోరాటం మళ్లీ మొదటికొస్తుంది. కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ నిర్ణయాన్ని స్వాగతించిన రెజ్లర్లు సాక్షి మాలిక్, బజరంగ్ పునియా తమ పోరాటాన్ని కొనసాగిస్తామని ప్రకటించడమే ఇందుకు ఉదాహరణ.

# అటు పొగలు ఇటు సెగలు..

## ప్రజాస్వామ్య చరిత్రలో చేదు అనుభవాలు మిగిల్చేవిగా పార్లమెంటు శీతాకాల సమావేశాలు

దేశ ప్రజలు నూతన సంవత్సరంలోకి ఒకరకమైన నిర్వేదం, నిరుత్సాహంతో అడుగుపెడుతున్నారని అనిపిస్తున్నది. అందుకు కారణం ఏమంటే.. ఇటీవల పార్లమెంట్ సమావేశాల్లో జరిగిన



సంఘటనలు. అదొక్కటే కారణం కాదనుకోండి. కానీ అదొక బలమైన కారణం అనటంలో సందేహం లేదు.తాజాగా ముగిసిన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు మన దేశ ప్రజాస్వామ్య చరిత్రలో చేదు అనుభవాలు మిగిల్చేవిగా ఉండిపోతాయి. ఎందుకంటే పార్లమెంట్‌పై ఒకే సమావేశంలో రెండు దాడులు జరిగాయి. మొదటిది ఆగంతకులు చేసిన దాడి కాగా, రెండోది ప్రతిపక్షాలపై పాలకపక్షం చేసిన దాడి. రెండు దాడులూ హేయమైనవే.పార్లమెంట్‌పై ఆగంతకుల దాడి చాలా గర్హ్యమైనది. దాడి చేసిన వ్యక్తులు ఆకతాయిలనే ప్రస్తుతానికి మనకున్న సమాచారం. అంటే వాళ్లు ఉగ్రవాద సంస్థలకు చెందినవారని దర్యాప్తు సంస్థలు ఇప్పటివరకు నిర్ధారించలేదు. కానీ వాళ్ల దుస్సాహసాన్ని ఖండించాలి. చట్ట ప్రకారం కఠిన శిక్ష విధించాలి. దాడికి పాల్పడినవారు నిరుద్యోగులు, నిస్పృహకు లోనైనవారు అనే సాకుతో వాళ్లు చేసిన పనిని తేలికగా చూడకూడదు. వాళ్ల ఆకతాయి చేష్టలకు ఏకంగా పార్లమెంటును వేదికగా చేసుకోవటం చూసి సామాన్యులు విస్తుపోయారు.

పార్లమెంట్‌పై దాడికి తెగించిన ఆ దుండగులు శిక్షార్హులు అనటంలో ఎటువంటి సందేహం లేదు. పార్లమెంట్ రక్షణ వ్యవస్థ కన్నుగప్పి రంగు పొగల గొట్టాలను లోపలికి తీసుకెళ్లడం చిన్న విషయం కాదు. ఆ పొగే కనుక విషపూరితమైనదైతే దాని పరిణామాలు ఊహించటానికే భయంకరంగా ఉండేవి. ప్రాణ నష్టం ఏమీ జరగలేదు కదా అని ఉపేక్షించాల్సిన అవసరం లేదు. పార్లమెంటుపై దాడి చేయాలనే ఆలోచనే దుర్మార్గమైనది. పార్లమెంట్‌లోకి ప్రవేశించే సందర్శకులకు నఖశిఖ పర్యంతం తనిఖీలుంటాయి. భద్రతా సిబ్బంది సందర్శకుల బూట్లలో ఉన్న వస్తువులను పసిగట్టలేకపోవటం ఆశ్చర్యం కలిగిస్తున్నది. సరే అది మానవ తప్పిదమో? లేదా సాంకేతికపరమైన లోపమో? దర్యాప్తులోనే తేలాలి.పరిశీలకులు, పండితులు, పామరులకు కూడా విస్మయం కలిగించే విషయం ఏమంటే.. అసలు సందర్శకుల పాస్ కోసం సిఫారసు చేసిన ఎంపీపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం. తన ద్వారా వచ్చిన సందర్శకుల ప్రవర్తనకు సంబంధించి సిఫారసు చేసిన ఎంపీకి బాధ్యత ఉండదా? కానీ, సదరు ఎంపీపై ఎలాంటి చర్యలూ లేవు. అదే సదరు సభ్యుడు ఏ విపక్ష పార్టీకో చెందినవాడైతేనో లేక మైనారిటీ సభ్యుడైతేనో పరిణామాలు తీవ్రంగా ఉండేవి. దేశభక్తికి సంబంధించిన ఆరోపణలు, ప్రత్యారోపణలతో పార్లమెంట్ ప్రాంగణంతో పాటు కాషాయ మీడియాలో హోరెత్తిపోయేది. సదరు ఎంపీ అధికార పక్షానికి చెందినందున కాషాయ బ్రిగేడ్ నోరెత్తడం లేదు. ఇటీవల దేశం తెలుసుకున్న నగ్నసత్యం ఏమంటే దేశభక్తి అనేది బీజేపీ సొత్తు అని!పాస్ కోసం నిర్దేశించిన దరఖాస్తులో సందర్శకుడి నడవడికకు పూర్తి బాధ్యత తనదేనని సిఫారసు చేసేవారు చెప్పాల్సి ఉంటుంది. పార్లమెంట్ సమావేశాలు చూడటానికి సందర్శకులకు పాసులు ఎంపీల ద్వారానే కాదు, పార్లమెంట్‌లో పనిచేసే ఉన్నత స్థాయి అధికారుల ద్వారా కూడా పొందవచ్చు. అధికారులు కూడా తాము సిఫారసు చేసే సందర్శకుల నడవడికకు పూర్తి బాధ్యత వహిస్తామని చెప్పాలి.సందర్శకుడు నిబంధనలకు భిన్నంగా ప్రవర్తిస్తే సిఫారసు చేసిన అధికారి చిక్కుల్లో పడతారు. అదే జరిగితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. మరి ఎంపీలకెందుకు ఈ మినహాయింపు? దుండగులకు పాస్ కోసం సిఫార్సు చేసిన ఎంపీని కనీసం సమావేశాల నుంచి సస్పెండ్ చేయాల్సింది. అలా కాకుండా, ఈ సంఘటనపై హోం మంత్రి ప్రకటన చేయాలని డిమాండ్ చేసినందుకు ఉభయ సభల నుంచి ఏకంగా 146 మంది సభ్యులను సస్పెండ్ చేయడం దిగ్భ్రాంతి కలిగించే విషయం. దీన్నే పార్లమెంట్‌పై రెండో దాడిగా పరిగణించాలి. ఇది పార్లమెంట్‌పై ఆగంతకులు చేసిన దాడికన్నా తక్కువేమీ కాదు. ప్రశ్నించడం అనేది ప్రజాప్రతినిధులకు రాజ్యాంగం ఇచ్చిన ఆయుధం. ఈ ఆయుధంతోనే ప్రభుత్వాన్ని సభ్యులు నిలదీస్తారు. అందుకే ప్రశ్నకాలం అనేది చాలా ప్రతిష్టతో కూడుకున్న పార్లమెంటరీ ప్రక్రియ. మెజారిటీని అడ్డం పెట్టుకుని ప్రశ్నించేవారిని సస్పెండ్ చేయడం పార్లమెంట్ గొంతు నొక్కటమే అవుతుంది!తీవ్రమైన సంఘటన జరిగినప్పుడు ప్రభుత్వం బాధ్యత వహించి ప్రకటన చేయాలని అడగటం సభ్యుల హక్కు. అది వారి బాధ్యత కూడా. ప్రకటన చేయాలని అడిగినందుకు 146 మంది ఎంపీలను సస్పెండ్ చేయటం ఇదే తొలిసారి. ఇదొక దురదృష్టకర స్పందన. పార్లమెంట్‌లో ప్రకటన చేసేటంతటి సమాచారం ప్రభుత్వం వద్ద లేకపోవచ్చు. ఎందుకంటే దర్యాప్తు ఇంకా ఓ కొలిక్కి రాలేదు గనుక. ప్రభుత్వం వద్ద ఉన్న ప్రాథమిక సమాచారంతోనే సభలో ప్రభుత్వం స్పందన తెలియజేయాలి కదా! ఇదేమైనా సాధారణ విషయమా? ప్రాణహాని జరగలేదు నిజమే. అందుకని ఈ దాడి తీవ్రతను తక్కువ చేసి చూడకూడదు కదా! ఇటువంటి సందర్భాల్లో ప్రభుత్వం గానీ, విపక్షాలు గానీ రాజకీయం చేయటం తగదు. ఇరుపక్షాల మధ్య మాట్లాడుకునే వాతావరణం ఉండాలి. పాలక పక్షం, ప్రతిపక్షం రాజకీయ ప్రత్యర్థులే గానీ, విరోధులు కాదు. మరి ఎందుకు ఈ పంతం, పట్టుదల? ఎవరికి ఉపయోగపడుతుంది.. ఇటువంటి మొండి వైఖరి?ప్రజా ప్రతినిధులకు సభలో ఉండే బాధ్యతలకు నాలుగు కోణాలుంటాయని గతంలో చర్చించుకున్నాం. మొదటగా సభ్యులు మనస్సాక్షి ప్రకారం నడుచుకోవాలి. నేతలకు మంచీచెడు అనే విచక్షణ బాగా ప్రస్ఫుటంగా ఉండాలి. దాని ప్రకారం నడుచుకోవాలి. రెండోది వారిని ఎన్నుకున్న ప్రజల అభిప్రాయం ప్రతిబింబించేలా నడుచుకోవాలి. సభలో గందరగోళం సృష్టించాలని ప్రజలు ఎప్పుడూ చెప్పరు. మూడోది పార్టీ కోణం. ఇదే అన్నిటికన్నా పదునైన, ప్రమాదకరమైన కోణం. నాలుగోది రాజ్యాంగం. సభలో సభ్యులుగా రాజ్యాంగంపైనే ప్రమాణం చేస్తారు.రాజ్యాంగాన్ని కాపాడతామని, రాజ్యాంగబద్ధంగా విధులు నిర్వహిస్తామని, శాసనాన్ని గౌరవిస్తామని. మన రాజ్యాంగం దేశం నలుమూలలను కలిపి, ప్రజల మధ్య భూ సమగ్రతను, ఐకమత్యాన్ని, జాతీయతా భావాన్ని పెంపొందించే ఒక ఆదర్శవంతమైన దిక్సూచి. దాన్నిగౌరవించాలి. స్వాతంత్ర్య సమరయోధులు, జాతి నిర్మాణ ప్రదాతలు ఎంతో లోతైన ఆలోచనతో రూపకల్పన చేసిన ఒక పవిత్ర ఒడంబడిక మన రాజ్యాంగం.ప్రజలు అభివృద్ధి పథంలో పయనించటానికి తగిన దిశానిర్దేశం చేసే గ్రంథం మన రాజ్యాంగం. ప్రజలందరూ ఒకటేనని చాటిచెప్పిన ధర్మబోధిని మన రాజ్యాంగం. రాజ్యాంగ ధర్మాన్ని గాలికొదిలేసి, ప్రజల ఆకాంక్షలను పెడచెవిన పెట్టి, మనస్సాక్షిని ఇంట్లో విడిచిపెట్టి, కేవలం పార్టీ ఆడమన్నట్టు ఆడటం మన నేతలకు పరిపాటిగా మారింది. ఎన్నుకున్న ప్రజల ఆశలు, ఆకాంక్షలు గట్టిగా వినిపించి ప్రభుత్వానికి దిశానిర్దేశం చేయాల్సిన చట్టసభలు నేడు రాజకీయ పార్టీల చేతిలో కీలుబొమ్మలుగా మారిపోవటం దురదృష్టకరం. 2012లో ప్రతిపక్షంలో ఉన్న బీజేపీ బొగ్గు గనుల వివాదంపై పార్లమెంట్ సమావేశాలను పూర్తిగా స్తంభింపజేసింది. ఉభయసభల్లో ఒక్క రోజు కూడా సమావేశాలు జరగకపోవటం చాలామందికి గుర్తుండే ఉంటుంది. సభను స్తంభింపజేయటమే ప్రతిపక్షానికున్న ఆయుధమని రాజ్యసభలో ప్రతిపక్ష నేత వెంకయ్య నాయుడు ఆనాటి ఘటనను సమర్థించుకున్నారు. అదే వెంకయ్యనాయుడు రాజ్యసభ చైర్మన్ హోదాలో.. సభలో సభ్యులు హుందాగా ఉండాలి గానీ, సభా కార్యకలాపాలకు అంతరాయం కలిగించటం సహేతుకం కాదని హితవు పలికారు. ఏటికి ఆవలి ఒడ్డున ఒక మాట, ఈవలి ఒడ్డున మరొక మాట చెప్పటం మన నేతలకు పరిపాటిగా మారింది. నాటి మన్మోహన్‌సింగ్ ప్రభుత్వం గందరగోళం సృష్టించిన ప్రతిపక్ష సభ్యులను సస్పెండ్ చేయలేదు. సభ్యులను సస్పెండ్ చేసి సభను నిర్వహించాలనుకోలేదు. కానీ, నేటి పాలకపక్షం.. ప్రతిపక్షాల గొంతు నొక్కింది. ఇదేమి ప్రజాస్వామ్య స్ఫూర్తి, ఇదేమి పార్లమెంటరీ సంస్కృతి! అనేది అర్థం కావటం లేదు. అందుల్లనే ఈ సంవత్సరానికి గందరగోళంతో వీడ్కోలు పలుకుతున్నామని అనిపిస్తున్నది.నూతన సంవత్సరంలో నూతన ప్రభుత్వం ఏర్పడబోతున్నది. అప్పుడైనా పార్లమెంట్ కార్యకలాపాలు సజావుగా సాగాలని, కొత్త సంవత్సరంలో అయినా దేశానికి మంచి జరగాలని ఆశిద్దాం. ప్రజలు ఓటు వేశాక ఆశించటం తప్ప చేసేదేముంటుంది. ఆశపడటానికి ఖర్చు ఏమీ ఉండదు కదా!ప్రతిపక్ష సభ్యులు పట్టువిడుపు చూపాలి. పార్లమెంట్‌పై దాడి జరగటం దురదృష్టకరం. దానిపై దర్యాప్తు జరుగుతుండగానే, ఆ దర్యాప్తు ఓ కొలిక్కి రాకముందే ప్రభుత్వం ఏమని ప్రకటన చేయాలి? ప్రతిపక్షాల పంతం అర్థరహితం. సస్పెండ్ అయ్యి వాళు సాధించిందేమిటి? సభలో ప్రతిపక్షం లేకుండానే కీలక బిల్లులు ఆమోదం పొందాయి. ప్రతిపక్షం నిరసనతో దేశానికి వచ్చిన ప్రయోజనం ఏంటి? సభలో ఉండి వాళ్ల వాణి వినిపించాలి గానీ, సస్పెండ్ అయ్యి బయట ధర్నా చేస్తే ఒరిగేదేముంది? సభలో గందరగోళం సృష్టించాలని ప్రజలు కోరుకోవటం లేదు. తెగేదాకా లాగమనీ ప్రజలు కోరడం లేదు. మరి ఎవరి ప్రయోజనం కోసం ప్రతిపక్షాలు పట్టుబడుతున్నాయి? ఇది సమాధానం లేని ప్రశ్న. బహుశా ఇదేనేమో రాజకీయం అంటే!

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA

# టిల్లు స్క్వేర్ నుంచి కొత్త పోస్టర్..




టాలీవుడ్ యాక్టర్ సిద్దు జొన్నలగడ్డ  టైటిల్ రోల్‌లో నటిస్తున్న సీక్వెల్ ప్రాజెక్ట్ టిల్లు 2 . డీజే టిల్లు ఫేం మల్లిక్‌రామ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్ కథనాయికగా నటిస్తోంది. ఈ మూవీని సితార ఎంటర్ టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదల చేసిన ఫన్ ట్రాక్ వీడియోతోపాటు ఫస్ట్ సింగిల్ టికెటే కొనకుండా పాటకు మంచి స్పందన వస్తోంది. ఇదిలా ఉంటే.. న్యూ ఇయర్ కానుకగా ఈ మూవీ నుంచి కొత్త పోస్టర్ విడుదల చేశారు మేకర్స్. ఈ పోస్టర్‌లో బెడ్‌పై టిల్లు ఉండగా.. తన ఒడిలో కూర్చొని అనుపమ ఇచ్చే లుక్ అభిమానులు మతి పోగొడుతుంది. ఇక ఈ లుక్‌లో అనుపమ టూ హాట్‌గా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.



# తుది దశకు చేరుకున్న ఇండియన్-2

'ఇండియన్-2' చిత్రం కోసం కమల్‌హాసన్ అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా ఎన్నో అవాంతరాలను అధిగమిస్తూ షూటింగ్‌ను జరుపుకుంటున్నది. 1996లో విడుదలైన కల్ట్ క్లాసిక్ 'ఇండియన్'కు రీమేక్ ఇది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా చిత్రీకరణ తుదిదశకు చేరుకుంది. ఇటీవల చెన్నైలో రెండు వారాల పాటు నిర్విరామంగా జరిగిన భారీ షెడ్యూల్‌లో టాకీ పార్ట్ మొత్తం పూర్తి చేశారు. కేవలం ఒక్క పాట మాత్రమే మిగిలి ఉందని చిత్ర బృందం పేర్కొంది. ఈ సీక్వెల్‌తో పాటు ఫ్రాంఛైజీలో భాగంగా మూడో పార్ట్ 'ఇండియన్-3' షూటింగ్ కూడా జరుపుతున్నారని, ఈ రెండు భాగాల షూటింగ్‌ను ఫిబ్రవరిలోగా పూర్తి చేస్తారని చెన్నై సినీ వర్గాల సమాచారం. 'ఇండియన్-2'లో అన్యాయం, అవినీతిపై పోరాటం చేసే సేనాపతి పాత్రలో కమల్‌హాసన్ కనిపించనున్నారు. వర్తమాన సామాజిక అంశాలను చర్చిస్తూ దర్శకుడు శంకర్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. కాజల్ అగర్వాల్, సిద్ధార్థ్, రకుల్‌ప్రీత్‌సింగ్, ప్రియా భవానీ శంకర్ తదితరులు ప్రధాన పాత్రల్ని పోషిస్తున్నారు.



# ఇక ప్రయోగాల బాట!

కొత్త ఏడాదిలో కథాంశాల ఎంపిక విషయంలో తన రూటు మార్చుకోవాలని ఫిక్సైపోయిందట మంగళూరు సోయగం పూజా హెగ్డే. గత ఏడాది ఈ భామకు ఎన్నో చేదు జ్ఞాపకాలను మిగిల్చింది. మహేష్‌బాబు 'గుంటూరు కారం' చిత్రం నుంచి ఈ అమ్మడు తప్పుకోవడం హాట్‌టాపిక్‌గా మారింది. ఇక అక్కడి నుంచి ఈ భామను దురదృష్టం వెంటాడింది. సల్మాన్‌ఖాన్‌తో చేసిన 'కిసీ కా భాయ్..కిసీ కి జాన్' చిత్రం కూడా పరాజయం చెందడంతో హిందీలో కూడా కెరీర్ సందేహంలో పడింది. గత ఏడాది నేర్చుకున్న పాఠాలతో ఇక ముందు మహిళా ప్రధాన చిత్రాలపై దృష్టి పెట్టాలని పూజా హెగ్డే నిర్ణయం తీసుకుందట.



చీరకట్టులో మెరిసిపోతున్న టీనా దత్తా..

# 5 నుంచి ప్రపంచ తెలుగు మహాసభలు

**– అతిథులుగా హాజరుకానున్న స్వరూప నందేంద్ర సరస్వతి మహాస్వామి, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, గవర్నర్లు**

**– తెలుగు వైభవం చాటేందుకు అంతర్జాతీయ మహాసభలు**

**– గజల్ మాస్ట్రో గజల్ శ్రీనివాస్**

**ఖమ్మం, అక్షిత ప్రతినిధి :**



తెలుగు భాషా వైభవం దశ దిశల చాటేందుకు ఈనెల 5,6,7 తేదీల్లో అంతర్జాతీయ తెలుగు మహాసభలను రాజమండ్రిలోని గైట్ కళాశాలలో నిర్వహిస్తున్నామని ప్రపంచ తెలుగు మహాసభల నిర్వాహకులు, ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షులు గజల్ మాస్ట్రో గజల్ శ్రీనివాస్ తెలియజేశారు. ప్రపంచ తెలుగు మహాసభల వివరాలను ఆయన సోమవారం ప్రకటించారు. ప్రపంచ తెలుగు మహాసభల తొలి రోజు ప్రారంభ వేడుకలకు ఈనెల 5వ తేదీన విశాఖ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి , కేంద్ర సాంస్కృతిక , పర్యాటక శాఖా మంత్రి జి. కిషన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు. వీరితో పాటు పార్లమెంటు సభ్యులు, కేంద్ర మంత్రులు, తెలుగు రాష్ట్రాల మంత్రులు, తెలుగు రాష్ట్రాల శాసనసభ్యులు, సాహితీ ప్రముఖులు అతిథులుగా హాజరుకానున్నారని గజల్ శ్రీనివాస్ పేర్కొన్నారు. అనంతరం పూర్ణకుంభ పురస్కారాలను తెలుగు భాషాభివృద్ధికి కృషి చేసిన రాజవంశీయుల కుటుంబీకులకు, వివిధ విభాగాల ప్రముఖులకు ప్రధానం చేస్తామని గజల్ శ్రీనివాస్ తెలిపారు. ఈనెల 6వ తేదీన జరిగే కృతజ్ఞతాంజలి సభకు మిజోరాం గవర్నర్ కంభంపాటి హరిబాబు, ఛత్తీస్ గడ్ గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచంద్రన్ అతిధులుగా హాజరవుతున్నారు అన్నారు. సాయంత్రం తెలుగు తోరణం నృత్య రూపక ప్రదర్శన కార్యక్రమానికి హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని రసరాజు రచించిన తెలుగు తోరణం గేయ నృత్యానికి ఘంటసాల పవన్ కుమార్ సంగీత దర్శకత్వంలో గజల్ శ్రీనివాస్ తన గానామృతాన్ని అందించనున్నారు. ఈనెల 7వ తేదీన జరిగే ఆంధ్రమేవ జయతే సభకు ముఖ్యఅతిథిగా నాగాలాండ్ గవర్నర్ లా గణేషన్ హాజరవుతున్నారని పేర్కొన్నారు. మూడు రోజులు పాటు జరిగే ఈ తెలుగు మహాసభల్లో తెలుగు భాషా సదస్సులు , కవి సమ్మేళనాలు, గజల్ గాన సమ్మేళనాలు, కథా పఠనం, వివిధ తెలుగు ప్రక్రియల సదస్సులు, విదేశీ సాహితీవేత్తల సదస్సు, అవదాన సదస్సు, వివిధ ప్రచురణ సంస్థల పుస్తక ప్రదర్శనలు, పద్య కవితా సదస్సు, గద్య సాహిత్య సదస్సు, అవధాన సాహిత్య సదస్సు, భక్తి సాహిత్య సదస్సు, వాగ్గేయకార సాహిత్య సదస్సు, కవితా సాహిత్య సదస్సు, మాతృభాష ఉనికి కర్తవ్యాల సదస్సు, ప్రాచీన జానపద కళారూపాల సదస్సు, బాల సాహిత్య సదస్సు, పత్రికా సాహిత్య సదస్సు, ప్రవాసాంధ్రుల సాహిత్య సదస్సు, తెలుగు వైజ్ఞానిక సాహిత్య సదస్సు తదితర సాహిత్య సదస్సులు జరుగుతాయని గజల్ శ్రీనివాస్ పేర్కొన్నారు. మూడు రోజుల పాటు జరిగే సభల నిర్వహణకు చైతన్య విద్యాసంస్థల చైర్మన్ కె వి వి యన్ యన్ రాజు చైతన్య రాజు తమ సంపూర్ణ సహకారాన్ని అందిస్తున్నార న్నారు. అంతర్జాతీయ తెలుగు మహాసభలు సందర్భంగా ఈనెల 2వ తేదీన రాజమహేంద్రవరంలో పాఠశాలలు, కళాశాలల విద్యార్థులచే సాంప్రదాయ వస్త్రధారణలో తెలుగు భాషా వైభవ శోభాయాత్ర ను నేత్రపర్వంగా నిర్వహిస్తున్నట్లు నిర్వహిస్తున్నామని ప్రపంచ తెలుగు మహాసభల ప్రధాన నిర్వాహకులు గజల్ శ్రీనివాస్ తెలిపారు.

# ఖమ్మం టిడిపి శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి తుమ్మల




**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

గత నెల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన తనకు మద్దతును ఇచ్చి తన గెలుపుకు కృషిచేసిన తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు కార్యకర్తలను కృతజ్ఞతలు తెలుపుటకు ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి వెళ్లిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మార్కెటింగ్ మరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. ముందుగా కార్యాలయంలోని దివంగత మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించినారు.అనంతరం తుమ్మల మాట్లాడుతూ పేదలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అనే నినాదం తో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించారు.తెలుగువారి కీర్తి నీ ప్రపంచ వ్యాప్తం చేసిన ఘనత ఎన్టీఆర్ దే సంక్షేమ పథకాలకు ఎన్టీఆర్ రూపకల్పన చేయగా దేశ వ్యాప్తంగా మార్గదర్శి గా మారారు.నేను ఏ పార్టీలో ఉన్నా ఎన్టీఆర్ సంక్షేమ రాజ్యం ఆశయం కోసం పనిచేస్తాతెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయం స్థలం రెగ్యులర్ చేస్తాం.అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం శ్రేణులు నిబద్ధత గా పనిచేశారు.ఎన్నికల్లో నా గౌరవం నిలబెట్టిన తెలుగుదేశం పార్టీ కి రుణపడి ఉంటాఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి మద్దతుగా నిలిచిన తెలుగుదేశం పార్టీ కి కృతజ్ఞతలు.తెలుగుదేశం పార్టీ శ్రేణులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ టిడిపి పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ కూరపాటి వెంకటేశ్వర్లు కేతినేని హరీష్ సీతయ్య నల్లమల రంజిత్ వడ్డెం విజయ్ తదితురులు పాల్గోన్నారు.

## మంత్రి తుమ్మలకు శుభాకాంక్షలు తెలిపిన మైనార్టీ జర్నలిస్ట్ ఫ్రంట్

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**




తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి గా భాధ్యతలు చేపట్టిన అభివృద్ధి ప్రధాత తుమ్మల నాగేశ్వరరావు ను మర్యాధ పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపిన మైనార్టీ జర్నలిస్ట్ ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఖాసీం (అక్షిత దినపత్రిక బ్యూరో ) కార్యధర్శి షేక్ మధార్ సాహెబ్ (తెలంగాణ ముచ్చట్లు ప్రతినిధి)షేక్ నాగుల్ మీరా(మన కలం ప్రతినిధి) రంజాన్ తదితురులు ఉన్నారు.

# ప్రెస్ క్లబ్ లో టీజేఎఫ్ నూతన సంవత్సర వేడుకలు

**–కేక్ కట్ చేసి జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ**

**–ప్రతి జర్నలిస్టు కుటుంబంలో ఈ ఏడాది వెలుగులు నిండాలి : ఆకుతోట**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

నూతన సంవత్సరం 2024 వేడుకలు ఖమ్మం ప్రెస్ క్లబ్లో సోమవారం ఘనంగా జరిగాయి. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(టీజేఎఫ్) అనుబంధ ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన సభలో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ చిర్రా రవి లు పాల్గొని మాట్లాడారు. ప్రతి జర్నలిస్టు కుటుంబంలో ఈ ఏడాది వెలుగులు నిండాలని ఆయురారోగ్యాలతో వారి కుటుంబాలు సుఖమయం కావాలని ఐక్యంగా స్నేహభావంతో జర్నలిస్టులందరూ ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు కోశాధికారి బిక్కి గోపి యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి టీఎస్ చక్రవర్తి పిన్ని సత్యనారాయణ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా సహాయ కార్యదర్శి షేక్ జానీ పాషా జిల్లా నాయకులు మందుల ఉపేందర్ జిల్లా మహిళా ప్రతినిధి వంగూరి ఈశ్వరి నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్ కరీష అశోక్ కోశాధికారి సీతారామశాస్త్రి జిల్లా నాయకులు వల్లూరి సంతోష్ ఉత్కంఠం శ్రీనివాస్ పొన్నెబోయిన పానకాలరావు యాదగిరి పులి శ్రీను బండి కుమార్ ఖాసీం రోసిరెడ్డి పప్పుల వేణుగోపాల్ నల్లమోతు శ్రీనివాస్ మదార్ సాహెబ్ వెంకటేశ్వర్లు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సరం వేడుకలు









**2024లో అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి**

**ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి**

**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు ప్రజా ప్రతినిధులు డీఎస్పీ ప్రకాష్ యాదవ్ సిఐ రాము పోలీస్ అధికారులు నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ ఉద్యోగ సంఘం నాయకులు పార్టీ నాయకులు కార్యకర్తలు క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని బొకేలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉత్తమ పద్మావతి రెడ్డి నూతన సంవత్సర కేకును కట్ చేసి శు భాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2024 సంవత్సరంలో అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని కోదాడ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వారన్నారు ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు బార్ అసోసియేషన్ అధ్యక్షులు దేవబత్తిని నాగార్జున మేకల వెంకట్రావు కొండల్ రెడ్డి ఈదుల కృష్ణయ్య గాలి శ్రీనివాస్ నాయుడు కౌన్సిలర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కం కందుల కోటేశ్వరరావు సామినేని ప్రమీల రమేష్ గంధం యాదగిరి షాబుద్దీన్ లె%శీ%కల నిరంజన్ రెడ్డి డాక్టర్ దశరథ నాయక్ కర్రీ సుబ్బారావు బ్యాటరీ భాస్కర్ రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పబ్బ గీతాదేవి యధారాణి తదితరులు పాల్గొని నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు.

# కె.పి.ఎచ్.బి యాదవ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ 2024 ను ఆవిష్కరించిన భేరీ

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

కెపి ఎచ్. బి యాదవ సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ తన నివాసం లో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు అల్లం వెంకటేశ్వర్లు, బిల్డర్ రమణ యాదవ్, శంకరయ్య యాదవ్, గిరి యాదవ్ మరియు యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరికీ మంచి జరగాలని అందరూ ఐక్యమత్యంతో సంఘం బలోపేతానికి కృషి చేయాలి అని అలాగే యాదవులు రాజకీయంగా చైతన్యం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. యాదవులు రాజకీయంగా ఎదిగినప్పుడే మరి వెనుకబడిన యాదవ సమాజానకి అన్ని ఫలాలు ప్రభుత్వం ఇచ్చే ఫలాలు అని అందిపుచ్చుకొని అన్ని రంగాల ముందంజలో ఉండాలని పిలుపునిచ్చారు. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



# యధావిధిగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్.. ఎంపీ సంతోష్ కుమార్



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

'గ్రీన్ ఇండియా ఛాలెంజ్' సంప్రదాయాన్ని నిబద్ధతతో కొనసాగిస్తామని తెలిపారు. రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్ కుమార్ అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా 'గ్రీన్ ఇండియా ఛాలెంజ్' కార్యక్రమంలో పాల్గొని బంజారా హిల్స్ పార్క్‌లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కొత్త సంవత్సరంలో ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. పచ్చదనం, ఆరోగ్యకర వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ పుట్టినరోజులతో పాటు వివిధ సందర్భాల్లో మొక్కలు నాటాల్సిన అవసరాన్ని ఆయన గుర్తు చేశారు. మర్రి, రావి, చింత వంటి మొక్కలను నాటడం ద్వారా వేగంగా పెరిగి వివిధ జాతుల పక్షులు, జంతువులకు నీడ, ఆశ్రయం కల్పిస్తాయి. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ప్రారంభం నుంచి ఇప్పటివరకూ ఎన్నో కార్యక్రమాలను చేపట్టి గణనీయమైన అభివృద్ధిని సాధించింది. దేశవ్యాప్తంగా అనేక రంగాల ప్రముఖులు, రాజకీయ నాయకుల నుంచి సాధారణ ప్రజల వరకూ గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో పాల్గొన్నారు. భవిష్యత్ తరాలకు పర్యావరణ అనుకూలమైన, స్థిరమైన వాతావరణాన్ని సృష్టించడం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సహ వ్యవస్థాపకులు కరుణాకర్, రాఘవ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# షాలెం ప్రార్ధన మందిరంలో నూతన సంవత్సర వేడుకలు

**చేర్యాల,జనవరి 01అక్షిత ప్రతినిధి:**

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా, సోమవారం మద్దూరు మండలంలోని నరసాయ పల్లి గ్రామంలో షాలేం ప్రార్థన మందిరం లో ఘనంగా2024 నూతన సంవత్సర వేడుకలను బ్రదర్ అందె విజయ్ కుమార్ ఆధ్వర్యంలో విజయ్ కుమార్ దంపతులు కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ నూతన సంవత్సర వేడుకల్లో 150 మంది భక్తులు పాల్గొన్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి దుస్తుల పంపిణి



వార్త 8లో




www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

మంగళవారం, 2 జనవరి 2024 | పేజీలు : 8


# వినూత్న ఆలోచనలతో జిల్లా ప్రగతికి పాటుపడాలి

## ఇంఛార్జి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

నూతన సంవత్సరం సందర్భంగా నూతన, వినూత్న ఆలోచనలతో జిల్లా అభివృద్ధి, ప్రగతికి కృషి చేయాలని ఇంఛార్జి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు. నూతన ఉత్సాహం తో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు కు అమలు చేస్తూ జిల్లాను ప్రగతి పథంలో నిలుపాలని సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లో ఆంగ్ల సంవత్సరాది నూతన సంవత్సరం 2024 సందర్భంగా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అధికారులు, రెవెన్యూ



సంఘాలు, టీఎన్జీవోస్ ఉద్యోగ సంఘాలు, జిల్లా పాలన అధికారులకు, జిల్లా ప్రజలు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ కు శుభాకాంక్షలను తెలియజేశారు. అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా రెవెన్యూ, పలువురు జిల్లా అధికారులు కేక్ కట్ చేసి పూల బొకేలు,మొక్కలు అందచేసి...మిగతా 2లో



## గ్రేటర్ వరంగల్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

వార్త 8లో



## అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొన్న కాట సుధా శ్రీనివాస్ గౌడ్

వార్త 8లో



## నూతన హంగులతో కాక 59 బిర్యాని సెంటర్ ప్రారంభోత్సవం

వార్త 2లో

## బిఆర్ఎస్ పార్టీ ప్రమాద బీమా చెక్ అందజేత

### కంచర్ల భూపాల్ రెడ్డి

**అక్షిత న్యూస్ మాడుగులపల్లి:**

2 లక్షల రూపాయలు అందించిన మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాలన్నకీ.శే.సింగం జానమ్మ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆమె భర్త సింగం సైదులు కి బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన ఇన్స్యూరెన్స్ చెక్ 2 లక్షల రూపాయలు ను అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాడ్గులపల్లి మండలం కొత్తగూడెం సర్పంచ్ సింగం శివ, వైస్ ఎంపీపీ సూదిరెడ్డి సుమలత శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ గడ్డం వెంకట్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, దాసరి జానయ్య, కొండా నవీన్, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.





## శ్రీరాముడి పూజ అక్షింతలు ఇంటింటికి పంపిణీ

వార్త 8లో




## పదేళ్లుగా విద్యావ్యవస్థ అస్తవ్యస్తం

వార్త 2లో

# నూతన హంగులతో కాక 59 బిర్యాని సెంటర్ ప్రారంభోత్సవం

**యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రిన్స్ కార్నర్ చౌరస్తా వద్ద నూతన సంవత్సర శుభాకాంక్షలతో నూతన హంగులతో జనవరి 1వ తేదీ ఉదయం 11 గంటలకు బుగ్గ వైష్ణవి దేవి చేతుల మీదుగా కాక 59/- బిర్యానీ సెంటర్ ను ప్రారంభించడం జరిగింది. సాధారణ మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకొని మానవసేవే మాధవసేవ అనే ఉద్దేశంతో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు , కూలి పని చేసుకునే వారికి అతి తక్కువ ధరతో కాక 59 బిర్యానీ సెంటర్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ మధ్యకాలంలో ఎక్కడ చూసినా గ్రీన్ , రెడ్ , బ్లూ , బ్లాక్ ఇలా అనేక రకాల బకెట్ బిర్యానీ సెంటర్లని సాధారణ ప్రజలకు మరీ ఎక్కువ ధరలతో విక్రయిస్తున్నారన్న విషయం తెలిసిందే.. కానీ కాక బిర్యానీ సెంటర్ వాళ్లు కేవలం 59 రూపాయలకే చికెన్ దమ్ బిర్యాని అందుబాటులోకి తేవడం జరిగిందని , ఈ బిర్యానీ సెంటర్ యజమాని బుగ్గ శ్రీనివాస్ తెలిపారు. అతి త్వరలో హెూమ్ డెలివరీ



సదుపాయం కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇట్టి అవకాశాన్ని పట్టణ మరియు పరిసర ప్రాంత మధ్యతరగతి ప్రజలు , విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోగలరని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గడసందుల నాగరాజు , పెంట బాలరాజు , భువనగిరి శ్రీనివాస్ , లక్ష్మీనారాయణ , చరణ్ , కుమార్ , సురేష్ , కిషన్ , బుగ్గ విజయలక్ష్మి , వరుణ్ , నాగారం ఉపేందర్ , నరాల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్లుగా విద్యావ్యవస్థ అస్తవ్యస్తం

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా నెలకొని ఉన్న విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలనీ టీఎస్ యుటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజశఖరరెడ్డి కోరారు. సోమవారం స్థానిక యుటిఎఫ్ భవన్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యారంగం వివక్షకు గురై పేద విద్యార్థులకు దూరమైందనీ ఆరోపించారు. ఉపాధ్యాయులు బదిలీలు, పదోన్నతికి నోచుకోలేదని, ఖాళీలు భర్తీ చేయలేదని ఆరోపించారు. నూతన ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. యుటిఎఫ్ చేపట్టిన కుటుంబ సంక్షేమ నిధిలో చేరాలని రాష్ట్ర కార్యదర్శి టి.నాగమణి కోరారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి. వెంకటేశం, ఉపాధ్యక్షుడు బక్క శ్రీనివాసాచారి, అరుణ, కోశాధికారి శేఖర్ రెడ్డి, కార్యదర్శులు రామలింగయ్య, శ్రీనివాస్ రెడ్డి, నర్సింహ, వెంకన్న, మురలయ్య, రమాదేవిలు పాల్గొన్నారు.

# మునుగోడులో ప్రారంభమైన చర్చి పండగ

## దేవాలయంలో కొవ్వొత్తులు సమర్పిస్తున్న భక్తులు

**మునుగోడు, అక్షిత ప్రతినిధి:**

యేసు నామకరణ దేవాలయ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సోమవారం మండల కేంద్రంలోని కమ్మగూడెం యేసు నామకరణ దేవాలయంలో ప్రతి ఏడాది ఆనవాయితీగా సమర్పించే కొవ్వొత్తుల సమర్పణ కార్యక్రమం నిర్వహించారు. బ్యాండ్ వాయిద్యాలతో భక్తులందరూ ప్రార్థనా మందిరానికి చేరుకున్నారు. దేవాలయంలో ప్రతి ఒక్కరు కొవ్వొత్తులు వెలిగించుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బాణాసంచా కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం యేసు నామకరణ కళావేదిక నందు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారుల నృత్యాలు చూపర్లను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మత గురువులు,సంఘ పెద్దలు, గ్రామ క్రైస్తవులు పాల్గొన్నారు.



# ఘనతంత్ర దినోత్సవ వేడుకలో మోగనున్న సతీష్ మహిళా డప్పు కళా బృందం



**గరిడేపల్లి అక్షిత న్యూస్.**



సమాచారం చేరావేయాలన్న సంబరాల్లో పరవశించిపోవాలన్నా డప్పు ఉందంటే ఆ సందడే వేరు. డప్పు దరువు చెవిన పడితే చాలు అప్రయత్నంగా తాళం వేయడం ఖాయం. ఇంత గొప్ప కళను బతికించుకోవడానికి తమవంతు కృషి చేస్తున్నారు. గరిడేపల్లి మండలం కు చెందిన కళాకారుల కు తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో అందె మ్యూజిక్ అకాడమీ ఎస్ ఎస్ డప్పు మహిళ బృందం తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సూచనతో భారత సంగీత నాటక అకాడమీ కి చెందిన తెలంగాణ మట్టి కళారూపం మహిళ బృందానికి అవకాశం వచ్చింది. ఈనెల 7వ తారీఖు నుండి జనవరి 26వ తారీకు వరకు ఢిల్లీలో సాధన ప్రదర్శన గణతంత్ర వేడుకల్లో భారత్ పరివార్ లో ఉంటుంది. ఈ సందర్భంగా కళాకారులు అమరవరపు సతీష్ మాట్లాడుతూ ఇంత మంచి అవకాశం కల్పించిన తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ కి అందె మ్యూజిక్ అకాడమీ డైరెక్టర్ అందె భాస్కర్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో డప్పు మహిళా కళాకారులు పాల్గొన్నారు.

# వినూత్న ఆలోచనలతో జిల్లా ప్రగతికి పాటు పడాలి










(మొదటి పేజీ తరువాయి)

శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ఆర్ డి ఓ రవి, మిర్యాలగూడ అర్.డి. ఓ చెన్నయ్య,జడ్.పి.సి. ఈ. ఓ ప్రేమ్ కరణ్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు, డిపిఆర్ఓ పి.శ్రీని వాస్,డి.పి. ఓ విష్ణువర్ధన్,ఎస్.సి.కార్పొరేషన్ ఈ.డి.ఎల్..శ్రీనివాస్,బి.సి.అభివృద్ధి అధికారి ఖాజా నజీం అలీ, డిఆర్డిఓ కాలిందిని, గనులు,భూ గర్భ శాఖ సహాయ సంచాలకులు వెంకటేశ్వర్ రావ్, డిడబ్ల్యుఓ కృష్ణ వేణి, టి ఎన్.జి. ఓ.సంఘం అధ్యక్షులు శ్రావణ్,ఎం.పి.డి. ఓ.లు, అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# తోపుచర్ల సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సామ్యేలు మృతి

**మాడ్గులపల్లి, అక్షిత ప్రతినిధి:**

మండలంలోని తోపుచర్ల గ్రామ పంచాయితీకి చెందిన సీనియర్, కాంగ్రెస్ నాయకుడు వల్లపుదా సు సామ్యేలు (93)గత కొన్ని రోజు లుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతిచెందాడు. మృతునికి భార్య మరియమ్మ ముగ్గురు కుమారులు వల్లపుదాసు కాంతయ్య, జనార్దన్,శంకర్, యేసులతోపాటుకుమార్తెబుజ్జమ్మ లు ఉన్నారు.వల్లపుదాసు. సామ్యేలు మృతదేహాన్ని రావులపెంట గ్రామ పంచాయితీ మాజీ సర్పంచ్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మర్రి ఎలియాస్, స్థానిక సర్పంచ్ మంగ యాదగిరి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గమిని నిరంజన్ కట్టా శ్రీనివాస్ రెడ్డి,తదితరులు సందర్శించి మృతదేహంపై కాంగ్రెస్ పార్టీ జెండాను కప్పి నివాళ్ళర్పించారు. అదే విధంగా వల్లపుదాసు. సామ్యేలు మృతదేహాన్ని సోమవారం జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ మోసిన్ అలి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు షేక్ మౌలాలి సందర్శించి మృత దేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరంకుటుంబసభ్యుల ను రామర్శించారు.



# తన కుమారుడి వివాహంపై షర్మిల ట్వీట్



**హైదరాబాద్:**

ఫిబ్రవరి 17న తన కుమారుడు వైఎస్ రాజారెడ్డి వివాహం జరగనున్నట్లు వైతెపా అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వెల్లడించారు. ఈ మేరకు ఆమె ట్వీట్ చేశారు. అట్లూరి ప్రియతో రాజారెడ్డికి వివాహం జరగనున్నట్లు తెలిపారు. “అందరికీ నూతన సంవత్సర శు భాకాంక్షలు. నా కుమారుడు రాజారెడ్డికి అట్లూరి ప్రియతో జనవరి 18న నిశ్చితార్థ వేడుక నిర్వహించనున్నాం. ఫిబ్రవరి 17న వివాహం జరగనున్న సంగతి మీతో పంచుకోవడం ఆనందంగా ఉంది. మంగళవారం మేము కుటుంబ సమేతంగా కాబోయే వధూవరులతో కలిసి ఇడుపులపాయలోని వైఎస్ఆర్ ఘాట్‌ని సందర్శిస్తాం. తొలి ఆహ్వాన పత్రికను అక్కడ ఉంచి నాన్న ఆశీస్సులు తీసుకుంటాం అని షర్మిల పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే బిఎల్ఆర్, స్కైలాబ్ కు నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

నూతన సంవత్సరం 2024 వేడుకలను మిర్యాలగూడ మండలం జంకుతండ యువకులు, ఉద్యోగులు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి ఘనంగా జరుపుకున్నారు. నూతన సంవత్సరంలో ప్రజల సమస్యలు పరిష్కారం కావాలని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే కృషి కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దీరావత్ స్కైలాబ్ నాయక్ దంపతులచే నూతన సంవత్సరం 2024 కేక్ ను క్యూట్ చేయించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్, సీనియర్ జర్నలిస్ట్ ఆస్లాం, బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు భీమ్లు నాయక్, ఏఇఒ రమేష్ నాయక్, బాలోజీ నాయక్, రమేష్ నాయక్,నాగు నాయక్, చీనానాయక్,రాజ్ కుమార్, భూక్యా సేవా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఒ నూతన కార్యవర్గం ఎంపిక

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఖమ్మం శాఖ 2024 సంవత్సరానికి గాను ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా అమీర్ ఒసామా ఖమ్మం పట్టణ అధ్యక్షులుగా మతీన్ ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. ఎస్ ఐ ఒ రాష్ట్ర ఎక్స్పన్షన్ సెక్రెటరీ అష్వాక్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నిక ప్రక్రియలో వీరిని ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని తెలియచేశారు.వీరి పదవీకాలం ఒక సంవత్సరం ఉంటుందనీ అన్నారు.తర్వాత సభ్యులను ఉద్దేశించి ఎక్స్పన్షన్ సెక్రెటరీ అష్వాక్ మాట్లాడుతూ మానవులంతా ఒక తల్లి తండ్రుల సంతానమని పుట్టుక జాతి కుల మతాల ప్రాతిపదికన ఏ ఒక్కరు ఉన్నతులు కాదని సమ సమాజ స్థాపనే ఇస్లాం ధేయమని మానవులందరిని సంయుక్త పరిచి ఏకం చేస్తుందని అన్నారు.నూతనంగా ఎన్నికైన సంస్థ భాధ్యులు భాధ్యతలు సమయపాలనతో పూర్తి ఏకాగ్రతతో నిర్వర్తించాలని ఇస్లాం సందేశాన్ని అందరికీ చెరవేయలని విద్యా విధానంలో నైతిక విలువల స్థాపనకు సమాయత్తం కావాలని తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు హంజా హుజెఫ అనస్ రహ్మాన్ అసీల్ అక్రమ్ మెహ్ఫూజ్ తదితరులు పాల్గొన్నారు.



# ఛత్తీస్‌గఢ్‌లో పోలీసులు, నక్సల్స్‌కు మధ్య ఎదురుకాల్పులు.. ఆరు నెలల చిన్నారి మృతి..!

**అక్షిత బ్యూరో :**

ఛత్తీస్‌గఢ్‌లోని గంగులూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ముతవండిలో పోలీసులకు, నక్సలైట్లకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఎదురుకాల్పుల్లో ఆరు నెలల బాలిక మృతి చెందింది. బాలిక తల్లితో పాటు ఇద్దరు డీఆర్‌జీ సైనికులు బుల్లెట్ గాయాలయ్యాయి.దీంతో క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఎన్‌కౌంటర్‌లో పలువురు నక్సల్స్ గాయపడ్డారని పోలీసులు తెలిపారు. పోలీసుల నుంచి అందిన సమాచారం ప్రకారం.. సోమవారం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో గంగలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని ముతవంటి గ్రామ అడవుల్లో పోలీసులకు, నక్సలైట్లకు మధ్య ఎన్‌కౌంటర్ జరిగింది. ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు డీఆర్‌జీ సైనికులు గాయపడ్డారు.గ్రామానికి చెందిన ఆరు నెలల చిన్నారి బుల్లెట్ తగిలి చనిపోయింది. అదే సమయంలో బాలిక తల్లి చేతికి బుల్లెట్ గాయమైంది. అదనపు సూపరింటెండెంట్, పోలీసులు సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని గాయపడ్డ వారిని ఆసుపత్రికి తరలించారు. ఎన్‌కౌంటర్‌లో భైరంగఢ్ ఏరియా కమిటీ కార్యదర్శి చంద్రన్నతో పాటు పలువురు గాయపడ్డారని పోలీసులు తెలిపారు. ఘటన తర్వాత డీఆర్‌జీ, సీఆర్పీఎఫ్ సిబ్బంది గాలింపులు చేపట్టారని ఉన్నతాధికారులు వివరించారు.

# బీఆర్ఎస్ మండల యువజన అధ్యక్ష పదవికి రాజీనామా

## – పిండి సతీష్ రెడ్డి

**వేములపల్లి, అక్షిత ప్రతినిధి :**

వేములపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ యువజనవిభాగం అధ్యక్షులు పిండి సతీష్ రెడ్డి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.సోమవారం మండలంలోని రావులపెంట గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.వ్యక్తిగత కారణాల వల్ల అధ్యక్ష పదవికి రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు .ఇప్పటి వరకు తనకు సహకరించిన మండల సర్పంచులు, ఎంపీటీసీలకు, ముఖ్యంగా తన నియామకానికి సహకరించిన రావులపెంట గ్రామ పంచాయితీ సర్పంచ్ దొంతిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ నంద్యాల శ్రీరామ్ రెడ్డిల తో పాటు బిఆర్ఎస్ కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# నాణ్యమైన విద్యకు కేరాఫ్ జపాన్.. 93 శాతానికి పైగా ప్లేస్‌మెంట్స్

## అమెరికాతో పోల్చితే ఫీజు తక్కువ ప్రాబ్లమ్ బేస్డ్ లెర్నింగ్‌లో ప్రత్యేక విద్యాబోధన పార్ట్‌టైం వర్క్ చేసుకొనే అవకాశం

హైదరాబాద్,

కెరీర్‌లో మంచి స్థాయిలో నిలదొక్కుకోవాలంటే విద్య అవసరం. అందుకు తగ్గట్టు బోధన మరీ ముఖ్యం. ఇలాంటి అత్యుత్తమ విద్యనందించే దేశాల్లో జపాన్ ఒకటిగా నిలిచింది. ఆసియాలోనే నాణ్యమైన విద్యకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. జపాన్‌లో చదివితే జయం మీదేనని అంటున్నారు షిబరా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ డిప్యూటీ ప్రెసిడెంట్, బోర్డ్ ఆఫ్ కౌన్సెలర్ డాక్టర్ మురళీధర్ మిర్యాల. జపాన్‌లో సంప్రదాయ పద్ధతులకు భిన్నంగా విద్యాబోధన ఉంటుందని, ప్రాబ్లమ్ బేస్డ్ లెర్నింగ్ అమలులో ఉంటుందని చెప్పారు. ఉస్మానియా యూనివర్సిటీ పూర్వ విద్యార్థి, వరల్డ్ టెక్నాలజీ యూనివర్సిటీ నెట్‌వర్క్ ఆపరేషనల్ బోర్డు చైర్మన్‌గా సేవలందించిన మురళీధర్ జపాన్‌లో చదువుకొనే ఔత్సాహికులకు మార్గనిర్దేశనం చేస్తున్నారు. జపాన్‌లో ప్రవేశాల సీజన్ ముగింపు దశకు చేరింది. దరఖాస్తుల స్వీకరణ జనవరిలో ముగియనున్నది. ఈ నేపథ్యంలో మురళీధర్ 'నమస్తే తెలంగాణ'కు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా జపాన్‌లోని విద్యావిధానం ప్రత్యేకతలు ఆయన మాటల్లోనే

### ప్రాబ్లమ్ సాల్వింగ్ మెథడ్‌లో బోధన

జపాన్‌లో బోధన భిన్నంగా ఉంటుంది. మనలా తరగతి గది బోధన అక్కడ ఉండదు. అక్కడంతా పరిశ్రమ ఆధారం కోర్సులను నిర్వహిస్తారు. ప్రాబ్లమ్ బేస్డ్ లెర్నింగ్‌లో విద్యాభ్యాసం కొనసాగుతుంది. ప్రాజెక్ట్, ప్రాక్టీస్ పద్ధతిని కూడా అనుసరిస్తారు. విన్నదానిని మరిచిపోతారు. అదే చూసినది గుర్తుంటుంది. అర్థం చేసుకొంటారు అన్న థియరీని జపాన్‌లో ఎక్కువగా అనుసరిస్తారు. జపాన్‌లో 2.3లక్షల మంది అంతర్జాతీయ విద్యార్థులు చదువుకొంటున్నారు. జపాన్‌లో 700కు పైగా అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలున్నాయి. భారతీయ విద్యార్థులు కూడా ఇటీవలి కాలంలో గణనీయంగా చేరుతున్నారు.

### ఫీజులు చాలా తక్కువ

విద్యాసంవత్సరం ఏప్రిల్‌లో మొదలై మార్చితో ముగుస్తుంది. జపాన్‌లో ట్యూషన్ ఫీజులు చాలా తక్కువగా ఉంటాయి. అమెరికాలో ఒక విద్యార్థి ఏడాదికి 10 వేల అమెరికన్ డాలర్లు ఫీజులకోసం ఖర్చుచేయాల్సి ఉంటే అదే జపాన్‌లో 5,500 డాలర్లు సరిపోతుంది. జీవన వ్యయం నెలకు రూ.47వేల నుంచి 66వేల వరకు ఉంటుంది. కొన్ని ప్రాంతాల్లో అండర్ గ్రాడ్యుయేట్ ఇంగ్లిష్ కోర్సులో చేరే వారికి ప్రవేశ పరీక్ష, అడ్మిషన్, మొదటి సెమిస్టర్ ట్యూషన్ ఫీజులు మినహాయిస్తున్నారు. ఇక ప్రతిభావంతులకు స్కాలర్‌షిప్‌లు కూడా అందుబాటులో ఉన్నాయి. పలు వర్సిటీలు మొదటి సంవత్సరం విద్యార్థులకు జీవనవ్యయం, ప్రయాణభత్యం కూడా చెల్లిస్తున్నాయి. అడ్మిషన్లు, స్టైఫండ్ వంటి ఇతర సమాచారం కోసం వెబ్‌సైట్‌ను సంప్రదించవచ్చు.

### 93 శాతానికి పైగా ప్లేస్‌మెంట్స్

జపాన్‌లో ప్లేస్‌మెంట్ నిష్పత్తి 93శాతంగా ఉన్నది. ప్రత్యేకించి అండర్ గ్రాడ్యుయేట్ పూర్తిచేసిన 98.4శాతం విద్యార్థులు వెంటనే ఉద్యోగాలు పొందుతారు. అదే యూకేలో 15%, అమెరికాలో 24.4%, కొరియాలో 48.2%, చైనాలో 72.2%గా ఉన్నది. జపాన్‌లోని వర్సిటీలు పరిశ్రమలతో సత్సంబంధాలు కలిగి ఉంటాయి. దీని ఫలితంగా అండర్ గ్రాడ్యుయేట్ పూర్తిచేసిన వారికి ఉద్యోగాలు వెంటనే లభిస్తాయి. అదే మన దగ్గర ప్లేస్‌మెంట్స్ 50శాతం మించడం లేదు.

### పార్ట్‌టైం వర్క్..

వారానికి 28 గంటలు పార్ట్‌టైం వర్క్ చేసుకోవచ్చు. సెలవు రోజుల్లో 8 గంటల పాటు పనిచేసుకోవచ్చు. దీనికి విద్యాసంస్థ, ఇమ్మిగ్రేషన్ సర్వీస్‌బ్యూరోల నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. అయితే కోర్సుల్లో చేరిన వారికి నిర్దిష్ట హాజరుశాతం కలిగి ఉండాలి. హాజరుశాతం తగ్గితే అడ్మిషన్ రద్దుచేస్తారు.

### జపాన్‌లో ఇంగ్లిష్ బోధన తప్పనిసరి

జపాన్‌లో ఇంజినీరింగ్ స్టెమ్ కోర్సులకు డిమాండ్ ఉంది. గతంలో జపాన్ లాంగ్వేజ్ సమస్య ఉండేది. కానిప్పుడు పలు వర్సిటీల్లో ఇంగ్లిష్ విద్యోబోధనను తప్పనిసరి చేశారు. 12కు పైగా వర్సిటీల్లో ఇంగ్లిష్ బోధన అందుబాటులో ఉంది. ఆసియా దేశాలకు చెందిన విద్యార్థులు వారం పాటు జపాన్ విద్యావిధానాన్ని సందర్శించవచ్చు. హైదరాబాద్‌లోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ నుంచి 25 మంది విద్యార్థులు జపాన్‌ను సందర్శించి వచ్చా రు. ఇది పూర్తిగా ఉచితం. మొత్తం ఖర్చును జపాన్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగమే భరిస్తుంది.



# అభివృద్ధి చెందుతున్న దేశాల పన్ను సామర్థ్యాలను పెంచడం

## సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు ఇండియన్ ప్రెసిడెన్సీ ప్రగతిశీల విధానం

రష్మి రంజన్ దాస్, ఉమా మహేశ్వరి ఆర్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

రష్మి రంజన్ దాస్ ఆదాయపు పన్ను ప్రధాన కమిషనర్ మరియు ఉమా మహేశ్వరి ఆర్, భారత ప్రభుత్వ ఆదాయపు పన్ను అదనపు కమిషనర్. ఇవి రచయితల వ్యక్తిగత అభిప్రాయాలు. 2023 సంవత్సరం అంతర్జాతీయ పన్నుల కోసం చాలా ముఖ్యమైన సంవత్సరం, ఎందుకంటే వంద సంవత్సరాల నాటి పాత పన్ను కోడ్‌లు బహుపాక్షిక సహకారం ద్వారా పునర్లిఖితమవుతున్నాయి. అంతర్జాతీయ సమాజం ఇప్పటికే ఉన్న పన్ను చట్టాలు దాదాపు వాడుకలో లేవని, తద్వారా ఆర్థిక వ్యవస్థలో ఎప్పటికప్పుడు పెరుగుతున్న డిజిటలైజేషన్ మరియు గ్లోబలైజేషన్ వల్ల పన్ను సవాళ్లను పరిష్కరించలేమని వర్గీకరిస్తోంది. డిజిటల్ ఆర్థిక వ్యవస్థ సవాళ్లను పరిష్కరించడానికి తగు మార్గాలను రూపొందించడంలో భారీ ప్రయత్నాలు జరుగుతున్నాయి. పన్ను విధాన సంస్కరణ, సామర్థ్యం-నియంత్రిత, చిన్న పన్ను పరిపాలనలకు ప్రారంభం మాత్రమే. అభివృద్ధి చెందుతున్న దేశాల పన్ను సామర్థ్యాలు పెరుగుతున్నాయని, అంతర్జాతీయ పన్ను నిర్మాణంలో ఏదైనా మార్పు సాధించడంలో విజయం సాధించడం-వృద్ధిని సాధించడం మరియు దేశీయ వనరుల సమీకరణ లక్ష్యాలను మెరుగుపరచడం సారూప్య లాభాలుగా ఇండియన్ ప్రెసిడెన్సీ గుర్తించింది. అభివృద్ధి చెందుతున్న సభ్య దేశాల కోసం సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను విస్తృతంగా సాధించేందుకు పన్ను సామర్థ్యాలను పెంపొందించడానికి వ్యూహరచన తప్పనిసరిగా అమలు ప్రయత్నాలకు ముందు ఉండాలి. నిజమైన బహుపాక్షికతకు సామర్థ్య నిర్మాణం కూడా కీలకమైనది - ఇది ఊహించిన సంస్కరణల నుండి ప్రయోజనం పొందడంలో ఎటువంటి పన్ను అధికార పరిధి వెనుకబడి ఉండదని నిర్ధారిస్తుంది. అంతర్జాతీయ పన్ను నిర్మాణంలో పరివర్తన శిఖరం వద్ద ఉన్నందున, ప్రస్తుత సంస్కరణలో పాల్గొనే అభివృద్ధి చెందుతున్న సభ్యుల అధికార పరిధి ప్రయోజనాలను సంస్కరణ రూపకల్పనలో సమర్థవంతమైన భాగస్వామ్యం ద్వారా మాత్రమే గ్రహించవచ్చు. అంతర్జాతీయ చర్చలు న్యాయమైన, ఆధునిక, సమానమైన పన్ను రూపకల్పనకు దారితీసేలా నిర్ధారించడానికి అభివృద్ధి చెందుతున్న దేశాల నుండి పన్ను పరిపాలన భాగస్వామ్య సామర్థ్యాలను మెరుగుపరచడం చాలా కీలకం. ప్రధాన పన్ను విధానానికి మించి, పన్ను సామర్థ్యాలను నిర్మించడం కూడా అనుభావిక విశ్లేషణ ద్వారా పాలసీ ఎంపిక చేయడానికి అధికార పరిధిని అనుమతిస్తుంది. అనేక అభివృద్ధి చెందుతున్న అధికార పరిధులు గతంలో 'చెడు విధానాలను' అవలంబించడం ద్వారా భారీ వ్యయాన్ని చెల్లించాయి - పన్ను పరిపాలనల భాగస్వామ్య సామర్థ్యాలను పెంపొందించడంతోపాటు సమానమైన పన్ను సంస్కరణల కోసం విధాన ఎంపికలను ప్రారంభించడం కోసం, ప్రత్యేకించి సభ్యుల అధికార పరిధిని అభివృద్ధి చేయడం కోసం, జూన్, 2023లో గ్లోబల్ సౌత్ కోసం టూ పిల్లర్ సొల్యూషన్ పరిణామాలను అర్థం చేసుకునేందుకు ఇండియన్ ప్రెసిడెన్సీ మొదటి దేశీయ కార్యక్రమాన్ని నిర్వహించింది. అభివృద్ధి చెందుతున్న దేశాల జెనీవా ఆధారిత ఫోరమ్ సౌత్ సెంటర్ సహకారంతో. మొదటి ఈవెంట్ విజయవంతం కావడంతో, ప్రెసిడెన్సీ ఆసియా పసిఫిక్ టాక్స్ హబ్ ఫ్రేమ్‌వర్క్ కింద ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్, ప్రపంచ బ్యాంక్ సహకారంతో 2023 అక్టోబర్ 3 నుండి 5 వరకు అంతర్జాతీయ పన్నులపై మూడు రోజుల ప్రాంతీయ వర్క్‌షాప్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ఆసియా పసిఫిక్ ప్రాంతంలోని దాదాపు 20 అభివృద్ధి చెందుతున్న దేశాల నుండి పన్ను నిర్వాహకులు, విధాన రూపకర్తలు హాజరయ్యారు, ఓఈసిడి /జి20 ఇన్‌క్లూజివ్ ఫ్రేమ్‌వర్క్ ఆధ్వర్యంలోని ప్రస్తుత చర్చలలో పాల్గొనని సభ్య దేశాల నుండి ప్రతినిధులు ఉన్నారు. వివిధ దేశీయ, అంతర్జాతీయ సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించిన ప్రెసిడెన్సీ, సామర్థ్యం పెంపుదల మరియు రెండు మూల స్తంభాల పరిష్కారంపై ఉన్నత స్థాయి విధాన సంభాషణలో జి20 సభ్యత్వాన్ని చేర్చడం ప్రాముఖ్యతను గుర్తించింది. ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ (ఐఎంఎఫ్)తో భాగస్వామ్యంతో, జి20-ఐఎంఎఫ్ కెపాసిటీ బిల్డింగ్‌పై ఉన్నత స్థాయి సంభాషణ, టూ-పిల్లర్ సొల్యూషన్ అధికార పరిధిలో పన్ను సామర్థ్యాలను పెంచడానికి నిజమైన బహుపాక్షిక వ్యూహాన్ని రూపొందించింది. అక్టోబర్ 2023లో 4వ జి20 ఆర్థిక మంత్రులు, సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ల సమావేశం సందర్భంగా జరిగిన విధాన సంభాషణ, అన్ని జి 20 సభ్య దేశాలు, ఆహ్వానిత దేశాలు, అంతర్జాతీయ సంస్థల నుండి డిప్యూటీలు, ప్రతినిధులను ఒకచోట చేర్చింది.

# కొత్త ఏడాది సంబరాలు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**





నూతన సంవత్సరం 2024 వేడుకలను మిర్యాలగూడలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. అర్ధరాత్రి వరకు మండలం, పట్టణంలోని వివిధ చర్చిలలో క్రైస్తవులు ప్రార్ధనలు చేశారు. శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా సోమవారం ఉదయం నుండి వివిధ మందిరాలలో పూజలు చేశారు. మిర్యాలగూడ మండలం జంకుతండ యువకులు, ఉద్యోగులు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో కేక్ కట్ చేయించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డి.స్కైలాబ్ నాయక్ దంపతులచే కేక్ ను కట్ చేశారు. కార్యక్రమంలో బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్, సీనియర్ జర్నలిస్ట్ ఆస్లాం, బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు భీమ్లనాయక్, ఏఇఒ రమేష్ నాయక్, బాలోజీనాయక్, రమేష్ నాయక్, నాగునాయక్, చీనానాయక్,రాజ్ కుమార్, భూక్యా సేవానాయక్ పాల్గొన్నారు. మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాయం ఉపేందర్రెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను కేక్ కట్ చేసి పట్టణ ప్రజలకు పరిసర ప్రాంత ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి ప్రజలందరూ సుఖ సంతోషాలతో గడపాలని ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, కొత్తగూడెం ఎంపీటీసీ ఇజ్రాయిల్, డిసిసిబి మాజీ డైరెక్టర్ సజ్జల రవీందర్రెడ్డి, మాజీ సర్పంచ్ జంగిలి లింగయ్య యాదవ్, గార్లపాటి శేఖర్రెడ్డి, రామకృష్ణ రెడ్డి, చెరుకూరి కోటేశ్వరరావు , మీసాల సైదులు, కుమ్మరి శ్రీకాంత్, బబ్బి దుండిగాల సతీష్, షారుక్ పాల్గొన్నారు. సుందర్ నగర్ చర్చిలో ఎమ్మెల్యే తనయుడు ప్రసన్నకుమార్ రెడ్డి ప్రార్థనల్లో పాల్గొని అన్నదానం నిర్వహించారు. అదేవిధంగా మునిసిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, మాజీ చైర్మన్ తిరునగరు నాగలక్ష్మి భార్గవ్ లు కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు.






# ఘనంగా జానకిరామరాజు జన్మదిన వేడుకలు.



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

జానకిరామరాజు జన్మదిన వేడుకలను సోమవారం ఆయన కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆయనకు పుష్పగుచ్చాలు అందజేస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జానకిరామరాజు మాట్లాడుతూ హైదర్ నగర్ డివిజన్ లో ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు అండగా ఉంటానని, కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందే విధంగా తాను కృషి చేస్తానని పేర్కొన్నారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో శేర్లింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, బోసిరెడ్డి, రంగనాథరాజు, గోవిందరాజులు, మురళీధర్ రావు, కృష్ణారెడ్డి, కృష్ణారెడ్డి ,సుబ్బరాజు, రవి, సంజీవరెడ్డి, ఎస్వీఎస్ రాజు, రామచంద్ర రాజు, నాని, గోపాల్ తదితరులు ఉన్నారు.

# నేడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు

**చేర్యాల,జనవరి 01 అక్షిత ప్రతినిధి:**



జనగాం జిల్లా డిసిసి అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా, మంగళవారం జనగామ డీసీసీ కార్యాలయంలో మధ్యాహ్నం12 గంటలకు కేక్ కటింగ్ కార్యక్రమం తో పాటు మహాఅన్నదానం కార్యక్రమం ఉన్నందున,ఈ కార్యక్రమంలో కొమ్మూరి ప్రతాపరెడ్డి పాల్గొంటున్నారు కావున జనగామ నియోజకవర్గంలోని అన్ని మండలాలతోపాటు అన్ని గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు, సీనియర్ నాయకులు, గ్రామ సర్పంచ్ లు, ఎంపీటీసీ, జడ్పీటీసీ, పట్టణ కౌన్సిలర్లు, మహిళా కాంగ్రెస్,యూత్ కాంగ్రెస్, ఎన్.ఎస్.యు.ఐ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొనాలని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ సీనియర్ నాయకులు కోరారు.

## మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన కొరిపల్లి శ్రీనివాస్

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**



తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ హౌసింగ్ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ని తెలంగాణ హక్కుల దండోరా టి ఎం హెచ్ డి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొరిపల్లి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు.

# ఎంపీ వద్దిరాజుకు వెల్లువెత్తిన శుభాకాంక్షలు







**నూతన సంవత్సరం సందర్భంగా వెల్లువెత్తిన శుభాకాంక్షలు**

**దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేసిన ఎంపీ రవిచంద్ర**

**కేక్స్ కట్ చేసి,కేలండర్స్ ఆవిష్కరించిన ఎంపీ వద్దిరాజు**

**తెలంగాణ భవన్ లో కేటీఆర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ రవిచంద్ర**

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

నూతన సంవత్సరం సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని ఎంపీ రవిచంద్ర నివాసానికి సోమవారం పలువురు ప్రముఖులు,యువకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పుష్పగుచ్ఛాలిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు ఎంపీ వద్దిరాజు బంజారాహిల్స్ లోని స్వయంభు శ్రీలక్ష్మీనరసింహస్వామి, జూబ్లీహిల్స్ కొండపై కొలువైన శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయాలను తన ఆప్తమిత్రుడు రవీందర్ రెడ్డితో కలిసి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.వేద పండితుల ఆశీర్వచనాలు, స్వామి వార్ల తీర్థ ప్రసాదాలు అందుకున్నారు.ఎంపీ రవిచంద్ర తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కే.టీ.రామారావును కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలిపారు.మున్నూరుకాపు ఎపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్థార్ పుట్టం పురుషోత్తం రావు, మున్నూరుకాపు ప్రముఖులు వెంకటేశ్వర్లు, త్రినాథ్, జెన్నాయికోడే జగన్మోహన్,విష్ణు,పద్మశాలి సంఘం నాయకుడు రాంచందర్ తదితరులు పుష్పగుచ్ఛాలిచ్చి ఎంపీ రవిచంద్రకు శుభాకాంక్షలు తెలిపారు.ఖమ్మంకు చెందిన వద్దిరాజు రవిచంద్ర యూత్,రవన్న యువసేన సభ్యులు ప్రచురించిన నూతన సంవత్సర కేలండర్స్ ను ఎంపీ రవిచంద్ర ఆవిష్కరించారు.ఈ సందర్భంగా యువకులు ఆయన చేత కేక్స్ కట్ చేయించారు, శాలువాలతో సత్కరించారు.

# ప్రజా పాలన దరఖాస్తు ఫారాలు పంపిణీ లో విఫలమైన అధికారులు.

**అర్హులైన అందరికి దరఖాస్తులు ఫారాలు వెంటనే అందించాలి.**

**పోకల వెంకటేశ్వర్లు సిపిఐ మండల కార్యదర్శి.**

గరిడేపల్లి అక్షిత న్యూస్.



రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన సభలలో అర్హులకు దరఖాస్తుల పంపిణీ చేయడం లో అధికారులు ఘోరం గా విఫలం అయినారని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. ఈ రోజు మండల కేంద్రం లో విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలో అనేక గ్రామాలలో అర్హులైన వారికి దరఖాస్తులు అందక అప్లై చేసుకోలేక పోయినారని, కొత్త ప్రభుత్వానికి తమ కోర్కెలను దరఖాస్తులలో, తెలుపుకొని, నూతన ప్రభుత్వం నుండి సహాయం పొందాలని ప్రజలు వెయ్యి కళ్ళ తో ఎదురు చూస్తుంటే, వారికి అప్లికేషన్ పారాలు అందక నిరాశలో ఉన్నారని ఆయన అన్నారు. అర్హులు అందరికి వెంటనే దరఖాస్తు పారాలు సప్లై చేయాలని ఆయన అధికారులను కోరారు.

# నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్.

కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని నూతనంగా ఏర్పాటు చేసిన కొత్త సంవత్సరం క్యాలెండర్ ను మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ ఆయన నివాసంలో సోమవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అభిలాషించారు.ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ ఎం.రవికుమార్, దుంబాల శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్లు,దయాసాగర్, గుట్ట శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్.

కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:

కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్ సోమవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నీ తన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన కూకట్ పల్లి లో జరుగుతున్న విషయాలను బండి రమేష్ ని అడిగి తెలుసుకున్నారు. కూకట్పల్లి నియోజకవర్గం లో పార్టీని మరింత బలోపేతం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బండి రమేష్ కి సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే 6 గ్యారంటీల పథకాలను ప్రజలకు పూర్తిగా అందే విధంగా చూడాలని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని పేర్కొన్నారు.



# మంత్రులు తుమ్మల , పొంగులేటికి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**





తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని ఖమ్మం జిల్లా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ కార్యదర్శి మోదుగు వేలాద్రి ఆధ్వర్యంలో మంత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీజీవోస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు జిల్లా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ ఎ శ్రీనివాసరావు జిల్లా ట్రెజరీ డిప్యూటీ డైరెక్టర్ వెంటపల్లి సత్యనారాయణ టీఎన్జీవో నాయకులకు వల్లోజీ శ్రీనివాసరావు బాలకృష్ణ సుధాకర్ జయపాల్ రవిచంద్ర క్లాస్ ఫోర్ట్ జిల్లా అధ్యక్షులు బిక్కు మాజీ అధ్యక్షులు కోడి లింగయ్య గెజిటెడ్ మహిళా అధ్యక్షులు ఉషశ్రీ సుధారాణి మంజుల లావణ్య అసోసియేట్ ప్రెసిడెంట్ వాసిరెడ్డి శ్రీనివాసరావు ట్రెజరర్ శేషు ప్రసాద్ రాష్ట్ర 475 లెక్చరర్స్ నాయకులు కొప్పు శెట్టి సురేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు నయుమ్ పాషా కనపర్తి వెంకటేశ్వర్లు ప్రసన్న కుమార్ డాక్టర్ హరికిషన్ నవీన్ బాబు వేల్పుల శ్రీనివాసరావు సంజీవరెడ్డి జింక వెంకన్న రామకృష్ణ పుష్పరాజ్ పివిఆర్ శాస్త్రి మోహన్ హరీష్ రమేష్ బాబు సాదిక్ ఆలీ తమ్మిశెట్టి శ్రీనివాసరావు షబ్బీర్ పాషా నారాయణ మోదుగు వెంకటేశ్వర్లు భాస్కర్ కృష్ణార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన గౌతమ్ గౌడ్



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి శాసన సభ్యులు అరేకేపుడి గాంధీ ని వివేకానంద నగర్ లోని అయన నివాసంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులతో కల సి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన 109 హఫీజ్ పేట్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్. ఆనంతరం వారు మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు కూడా ఈ సంధర్భంగా అయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రేటర్ వరంగల్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**వరంగల్,అక్షిత బ్యూరో :**



గ్రేటర్ వరంగల్ 22 వ డివిజన్ లో చర్చ్ సభ్యులు నూతన సమ్వత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖయఅతిథిగా డివిజన్ కాంగ్రెస్ కంటేస్టేడ్ కార్పొరేటర్ కాండిడేట్ సయ్యద్ వసీం పాల్గొని కేక్ కట్ చేసి డివిజన్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్ని వర్గాలను ఆదుకుని ఇందిరమ్మ ఇండ్లు పెన్షన్లు ఉచిత విద్యుత్ ,మహిళల కోసం బస్సు ప్రయాణం రైతుల సంక్షేమ పథకాలను అందించే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారని ఈ సందర్భంగా డివిజన్ లి రాబోవు ఎన్నికల్లో తనను మంచి మెజారిటీ తో గెలిపించేందుకు పాస్టర్లు స్థానిక ప్రజలు కోరుకుని ప్రార్థనలు చేశారని అన్నారు. కార్యక్రమం లోభాస్కర్,రమేష్,జోసఫ్, సోహెబ్, భరత్,(కాంతి,రోషన్ స్థానిక యువత చర్చ్ పెద్దలు పాల్గొని ఘనంగా వేడుకలు జరుపుకున్నారు.

# నూతన సంవత్సరం సందర్బంగా తెలంగాణ మంత్రులను కలసి శుభా కాంక్షలు తెలిపిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

2024 నూతన సంవత్సర సంధర్భంగా ఐటి శాఖ మాత్యులు , ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి దూదిళ్ల శ్రీధర్ బాబు, తెలంగాణ బి. సి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లను శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ఏకాంత్ గౌడ్, పల్నాటి అశోక్, గణేష్ గౌడ్, దినేష్, తదితరులు పాల్గొన్నారు.



# అయోధ్య రామమందిర పూజిత అక్షింతల పంపిణీ

**చేర్యాల,జనవరి 01 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండల వ్యాప్తంగా శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్టు ఆధ్వర్యంలో అయోధ్య నుండి వచ్చిన పూజిత అక్షంతలు పలు గ్రామాలకు చేరిన సందర్భంగా, ఇట్టి అక్షింతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, సోమవారం మండలంలోని రాంపూర్ గ్రామంలో ఊరేగింపు గా బయలుదేరి అక్షింతలను ఇంటింటికి పంపించేశారు. ఈ సందర్భంగా పలువురు రామ భక్తులు మాట్లాడుతూ జనవరి 22న అయోధ్యలో శ్రీరాముల వారి ప్రాణ ప్రతిష్ట రోజు ప్రతి హిందువు దీపావళి జరుపుకోవాలని, ఈ అక్షంతలను అయోధ్యలో జరగబోయే రాముని ప్రాణ ప్రతిష్ట రోజు నా ఇట్టి అక్షంతలను తమ తలపై వేసుకోవాలని భక్తులు సూచించారు. ఈ కార్యక్రమంలో భక్తులు మల్లిపెద్ది బాల భాస్కర్, నిమ్మ రాజవర్ధన్ రెడ్డి,మల్లిపెద్ది రమేష్, నిమ్మ లక్ష్మారెడ్డి, బండారి సాయిలు, నిమ్మ రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.



# పాడి రైతులకు సబ్సిడీ పై దాన పంపిణి.

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

కొత్త సంవత్సరం సందర్భంగా గరిడేపల్లి మండలం రాయిని గూడెం లో గుండు రామాంజిగౌడ్ మంగేస్వరి పాల సేకరణం కేంద్రం నందు రైతులకు సబ్సిడీ మీద దాన వెటర్నరి మందులు ఇప్పించడం జరిగినది. అలాగే పాలు పోసే పాడి రైతులకు సుమారు 20000-00 విలువ గల 5 లీటర్ ల ప్లాస్టిక్, స్టీల్ క్యాన్సు 50 మంది పాడి రైతులకు పంపిణీ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో బేక్కం సుష్మా కోల యశోద కోండ మట్టమ్మ కడప తిరపమ్మ రాచమల్ల అరుణ గూడేపు పరమేష్ గూడేపూరి గురుస్వామి గంట వెంకన్న గంట వేంకటేశ్వర్లు కోటేశ్వరి గుండు మంగమ్మ గుండు పద్మ రాంబాయు రవి గుండు గోపమ్మ గంట మంగమ్మ అనంతు వెంకన్న సరోజన పూసపాటి మంగమ్మ గూడేపు శీరీష దోసాపాటి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# గ్రేటర్ వరంగల్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**వరంగల్,అక్షిత బ్యూరో :**

గ్రేటర్ వరంగల్ 22 వ డివిజన్ లో చర్చ్ సభ్యులు నూతన సమ్వత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖయఅతిథిగా డివిజన్ కాంగ్రెస్ కంటేస్టేడ్ కార్పొరేటర్ కాండిడేట్ సయ్యద్ వసీం పాల్గొని కేక్ కట్ చేసి డివిజన్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్ని వర్గాలను ఆదుకుని ఇందిరమ్మ ఇండ్లు పెన్షన్లు ఉచిత విద్యుత్ ,మహిళల కోసం బస్సు ప్రయాణం రైతుల సంక్షేమ పథకాలను అందించే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారని ఈ సందర్భంగా డివిజన్ లి రాబోవు ఎన్నికల్లో కొండ దంపతుల ఆశీస్సులతో తనను మంచి మెజారిటీ తో గెలిపించేందుకు పాస్టర్లు స్థానిక ప్రజలు కోరుకుని ప్రార్థనలు చేశారని అన్నారు.కార్యక్రమం లో యువత చర్చ్ పెద్దలు పాల్గొని ఘనంగా వేడుకలు జరుపుకున్నారు.

# అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొన్న కాట సుధా శ్రీనివాస్ గౌడ్

**పటాన్ చెరు అక్షిత ప్రతినిధి..**

పటాన్ చెరు మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో శ్రీ గణేష్ దేవాలయంలో అయ్యప్ప మహా పడిపూజ కార్య క్రమం నిర్వాహకుల ఆహ్వానం మేరకు స్వామివారిని దర్శించుకుని ఆలయంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొన్న సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్.

# శ్రీరాముడి పూజ అక్షింతలు ఇంటింటికి పంపిణీ...మొద్దు లచ్చిరెడ్డి

**వనస్థలిపురం, అక్షిత ప్రతినిధి**

సోమవారం బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని బి.యన్రెడ్డి నగర్ శ్రీ దాస్య ఆంజనేయస్వామి ఆలయం. ఎస్ కే డి నగర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఏర్పాటుచేసిన ఇంటింటికి శ్రీరాముని అక్షింతల కార్యక్రమంలో బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జి హెచ్ ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి హాజరు కావడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అయోధ్య శ్రీరామ జన్మభూమి ప్రారంభోత్సవ సందర్భంగా ముందుగా శ్రీరాములవారికి పూజ చేసిన యజ్ఞ అక్షింతలు, భక్తులందరికీ ఇంటింటికి పంపిణీ చేయడం జరుగుతుందని అక్షతలతోపాటు రామలీలా చిత్రపటం, ఆహ్వానపత్రిక పంపిణీ చేస్తున్నారు. జైశ్రీరామ్ నినాదాల మధ్య అక్షింతల పంపిణీ కార్యక్రమం జరుగుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షులు కొంతం నవ కిషోర్ రెడ్డి,ఆలయ చైర్మన్ రాజిరెడ్డి, కాలనీ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, పార్టీ నాయకులు నరసింహారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి ధనరాజ్, వికాస్,లక్ష్మ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి దుస్తుల పంపిణి





## డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

**హనుమకొండ, అక్షిత ప్రతినిధి :**

హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని చర్చిని గోపాలస్వామి గుడిని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి దర్శించుకున్నారు, 2024 కొత్త సంవత్సరం సందర్భంగా చర్చి ప్రార్థనలో పాల్గొని పాస్టర్ పెరుమాండ్లభాస్కర్ ప్రార్థన ద్వారా యేసయ్య ఆశీస్సులు తీసుకున్నారు. రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎమ్మెల్యే మరియు డాక్టర్ రామకృష్ణ దుస్తులు పంపిణి చేసారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్యతో పాటు వరంగల్ ఎంపీ ఆస్పిరెంట్ డాక్టర్ పెరుమాళ్ళ రామకృష్ణ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తో పాల్గొన్నారు, రేవూరి ప్రకాష్ రెడ్డి గ్రామ ప్రజలతో మాట్లాడి తమకు ఓటు వేసి గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు, ప్రజలకు ఏ సమస్య ఉన్నా కూడా నేను ఉన్నానని అందరికీ అందుబాటులో ఉంటానని అందరూ ధైర్యంగా ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన పథకాల యొక్క హామీలను నెరవేరుస్తున్నారని అందరికీ న్యాయం జరుగుతుందని ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రకాష్ రెడ్డి అన్నారు. తదుపరి అదే గ్రామంలో పెరుమాండ్ల భాస్కర్ చర్చి పాస్టర్ గా రేవూరి ప్రకాష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి తమ చర్చికి ఆహ్వానించారు, పెరుమాండ్ల భాస్కర్ మాట్లాడుతూ రేవూరి ప్రకాష్ రెడ్డి మేము పిలవగానే మా చర్చికి వచ్చి యేసయ్య దీవెనలు తీసుకొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల నాయకులు ఎంపిపి రజినికర్ సుమలత సుధాకర్ రెడ్డి రవీందర్ వాసు జయపాల్ రెడ్డి రమేష్ కిరిటీ అయోధ్య తిరుపతి నాగరాజు శ్రీనివాస్ సుదర్శన్, భాస్కర్ సాంబయ్య మైనారిటీ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు చర్చి పెద్దలు ఆనందం విల్సన్ కోర్నెల్ రాజు ప్రకాష్ అశోక్ మధు మహేష్ సాంబయ్య బిక్షపతి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అభయహస్తం పారదర్శకంగా చేపట్టాలి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన అభయహస్తం ఆరు గ్యారంటీలు పారదర్శకంగా అమలు చేయకుంటే అభాసు పాలౌతారని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నెల 30న రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డిని సిపిఎం ప్రతినిధి బృందం కలిసి 15 అంశాలపై వినతి పత్రం సమర్పించామన్నారు. అందులో భాగంగా ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తుల పరిశీలనకు అఖిల పక్ష సమావేశం నిర్వహించాలని కోరామన్నారు. ఆరు గ్యారంటీలలో భాగంగా మహాలక్ష్మి పథకం కింద సరిపోను లేని కారణంగా మహిళలు ఇబ్బందులు పడుతున్నారనీ బస్సులు లేని మారుమూల ప్రాంతాలకు బస్సులు ఏర్పాటు చేయాలని కోరామన్నారు. నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ఆయకట్టులో వానాకాలం నీరు విడుదల చేయలేదని, అప్పుడు పంటలు కాపాడటం, భూగర్భ జలాలు కోసం రెండు పర్యాయాలు నీరు విడుదల చేశారని, యాసంగిలో భూగర్భ జలాలు పెంచేందుకు ఒకటి, రెండు సార్లు నీరు విడుదల చేస్తే బాగుంటుందని చెప్పామన్నారు. జిల్లాలో పెండింగ్ నీటి పారుదల ప్రాజెక్టులు, పనులు



ప్రభుత్వం ప్రజోపయోగ కార్యక్రమాలకు, మంచి పనులకు మద్దతు ఉంటుందని సిఎం రేవంత్ రెడ్డికి తెలిపామన్నారు. కార్పొరేట్ శక్తులు దోచి పెడ్తున్న కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మరోసారి బిజెపి మతం, మందిరాల పేరిట అధికారంలోకి వచ్చేందుకు యత్నిస్తోందనీ, అడ్డుకోవాలని ఆయన కోరారు. తమ సూచనలను సావధానంగా వినీ సానుకులంగా స్పందించారని తెలిపారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డి.మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వి.వెంకటేశ్వర్లు, డాక్టర్ ఎం.గౌతంరెడ్డి,ఎం.రవినాయక్ జగదీష్ చంద్ర, టీ.రామ్మూర్తి, రేమిదాల పరశురాములు, వెంకట్ రెడ్డి లు పాల్గొన్నారు.

# కుంభంను కలిసిన ఎసిపి

**యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :**

నూతన సంవత్సర సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని భువనగిరి ఏసిపి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐలు సుధీర్ కృష్ణ,బి సత్యనారాయణ ఎస్సైలు సంతోష్ కుమార్, యుగేంధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

